సత్యం, సమర్థత, విశ్వసనీయత WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 03 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 245
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8శాతం వృద్ధి రేటు

### పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు
### సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్2(సాక్ష్యం): ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం

- ఉచిత విద్యుత్ అంటే వైఎస్
- ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే
- అవి ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు
- వైఎస్ బాటలోనే ముందుకు వెళుతున్నా..

వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం
సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు



హైదరాబాద్, సెప్టెంబర్ 1(సాక్ష్యం): రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు–, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని మిగతా 2 లో..

## బీసీ బిల్లుకు అడుగడుగునా బీజేపీ అడ్డంకులు

- రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక
- వైఎస్ వర్ధంతి సందర్భంగా పీసీసీ నివాళి

హైదరాబాద్, సెప్టెంబర్2(సాక్ష్యం): గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2 లో..

## ఘోష్ నివేదిక ఆధారంగా సిబిఐ విచారణ వద్దు

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
### తదుపరి విచారణ అక్టోబర్ 7కి వాయిదా



హైదరాబాద్, సెప్టెంబర్2(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మిగతా 2 లో..

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

### తెలంగాణ ప్రభుత్వం సిఫారసు

హైదరాబాద్, సెప్టెంబర్2(సాక్ష్యం): కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు– ఎన్‌డిఎస్‌ఏ గుర్తించిందని.. ప్రణాళిక, మిగతా 2 లో..

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత

# సస్పెన్షన్

## బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?
- అనుచరులతో పరిణామాలపై చర్చిస్తున్న కవిత
- నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం



హైదరాబాద్, సెప్టెంబర్2(సాక్ష్యం): బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు మిగతా 2 లో..

## కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

### కేసీఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం
### కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం
### బీఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత

హైదరాబాద్, సెప్టెంబర్ 1(సాక్ష్యం): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు– వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని మిగతా 3 లో..



# సంపాదకీయం

## కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలా తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లా జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేడ్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం

మొదటిపేజీ తరువాయి..

కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని




రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం.

దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## బీసీ బిల్లుకు అడుగడుగునా బీజేపీ అడ్డంకులు

మొదటిపేజీ తరువాయి..

3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు




ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మహేష్ కుమార్ గౌడ్ సహా మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు నివాళులు అర్పించారు.టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... 'రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళు లర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి..

సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు,



సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది. బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు.

త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.

ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్ఠానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్ఠానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచ నున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఘోష్ నివేదిక ఆధారంగా సిబిఐ విచారణ వద్దు

మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

## పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

### కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1(సాక్ష్యం): పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.

# కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉ న్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టి- చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు-దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే కల్వకుంట్ల కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు-ంబాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభివర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ మాటలకు కవిత లొంగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యుత్ స్థంభం పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 2 (సాక్ష్యం): నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి స్కూటర్ పై వెళ్లుతుండగా అకస్మాత్తుగా విధ్యుత్ స్థంభం అతనిపై పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.






స్థానికులు కొందరు నాచారం వీఎస్టి కాలనీ నుంచి కాప్రా చెరువుకు 16 అడుగుల భారి గ ణ నా ధ ు డి ని సోమవారం రాత్రి తరలిస్తున్నారు. కొద్ది దూరం వైపు వెళ్లిన తరువాత విగ్రహం పైభాగం ఇంటర్ నెట్ కేబుల్ కు తగిలింది. దీంతో తుప్పుపట్టిన విద్యుత్ సంభంపై కేబుల్ బలంగా లాగినట్లు కావడంతో స్థంబం కిందపడి పోయింది. అదే సమయంలో అక్కడి నుంచి కార్తికేయనగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సాత్విక్(25) తన స్కూటర్ పై ప్రయాణిస్తుండగా తుప్పు పట్టిన ఇనుప విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా విరిగి అతనిపై పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అతనిని గాంధీకి తరలించగా అతను అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ కారాణంగా తుప్పుపట్టిన స్థంభం విరిగిపడి సాత్విక్ మృతి చెందాడని ఆరోపించారు. విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారుల వల్ల మృతి చెందాడని స్థానికులు, మృతుడి కుటుంభ సభ్యులు ఆరోపించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ధార్యాప్తు చేస్తున్నారు.

## రూ.కోటి 84 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్, కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, సెప్టెంబర్ 2 ( సాక్ష్యం): చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సుమారు రూ.1 కోటి 84 లక్షల





రూపాయలతో సీవరేజ్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనికేశ్వరి నగర్‌లో ఘనంగా వైయస్ వర్ధంతి జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 2(సాక్ష్యం): మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మాణికేశ్వరి నగర్ లో వైయస్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి. ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, అనిల్, ఆముల శ్రీనివాస్, జి. వెంకటేష్, లింగయ్య, వర్ధ, డైనెల్, కె. నర్సింహా, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగొండపాలెంలో అటహాసంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...

### రక్తదానంతో పలు సామాజిక కార్యక్రమాలతో జన సైనికులు నిర్వహణ...

ఒంగోలు, సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్ : ఆంధ్రప్రదేశ డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవనకళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎర్రగొండపాలెంలో ఘనంగా జరిగాయి.వివరాల్లోకెళ్తే మ



మంగళవారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటగా రక్తదాన శిబిరం నిర్వహించి,తదనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భీమిశెట్టి.వెంకటేశ్వర్లు,నియోజకవర్గం నాయకులు క్రిస్టఫర్ ,వీరభద్రాపురం సొసైటీ చైర్మన్ గుడిపాటి.కోటయ్య,సాయి కుమారు,నక్క శ్రీను, చెన్నకేశవులు,రమణారెడ్డి, బ్రహ్మం,శివ,చెన్నయ్య, గాజుల. సుబ్బారావు ,గాజుల.వేణు,సురేష్, ప్రభుదాసు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాను ఐఏఎస్ కలెక్టర్ నంటు ఒ.యూ సెక్యూరిటీ పై దాడి చేసిన నలుగురు అరెస్టు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 2 (సాక్ష్యం): తాము కలెక్టర్ ఐఏఎస్ అంటూ తప్పుడుగా చెప్పుకొని ఒ.యూ సెక్యూరిటి సిబ్బందిపై దాడికి పాల్పడిన నలుగురిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పోలీసుల కథనం ప్రకారం. ఒ.యూ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ వద్ద సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న సాయినాథ్ ఆసమయంలో అక్కడే ఉన్నాడు. ఇదిలా ఉండగా ఇన్నోవాలో వచ్చిన నలుగురు వ్యక్తులు అక్కడ కారులో దిగారు.



వారు కారులో నుంచి దిగి మూత్ర విసర్జన చేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న సాయినాథ్ ఇక్కడ మూత్ర విసర్జన చేయవద్దని చెప్పాడు. దీంతో అందులో ఉన్న ఒకతను తాను ఐఏఎస్ కలెక్టర్ నని అతనితో వాగ్వాదానికి దిగాడు. దీంతో సెక్యూరిటీ సాయినాథ్ మధ్య గొడవ వాగ్వాదం జరిగింది.దీంతో సెక్యూరిటీ ఇంచార్జి నర్సింహులుకు ఈ విషయం తెలియడంతో అతను కూడా ఘటనా స్థలలానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో వారు కర్రతో దాడికి యత్నించారు. దాడికి పాల్పడిన వారిలో బోడా దేవిలాల్, జనార్ధన్, తులసీరామ్, ధన్ సింగ్ బోడాలుగా పోలీసులు గుర్తించారు. దీంతో పోలీసులకు సెక్యూరిటీ ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని అక్కడికక్కడే అరెస్టు చేశారు. వీరు గతంలో కూడా ఓ యూలో మద్యం సేవించడం, మహిళలతో అనుచితంగా ప్రవర్థించడం, భద్రతా సిబ్బందితో గొడవపడటం, దాడి చేయడంతో పాటు తాను కలెక్టర్ నంటూ తప్పుడుగా చెప్పుకునేవాడని పోలీసుల ధర్యాప్తులో తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


**ఫార్మ్ నం. URC-2**

**చాప్టర్ XXI పార్ట్ I కింద నమోదు గురించి నోటీసు తెలియజేసే ప్రకటన (కంపెనీల చట్టం, 2013, 374 (b) సెక్షన్ ఆర్‌లో, మరియు కంపెనీలు (నమోదు అధీకృతులైనది) నియమాలు, 2014 రూల్ 4(1) ప్రకారం)**

కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 366(2) ప్రకారం, ఈ ప్రకటన ప్రచురణ నుండి అయిదు రోజుల తరువాత కానీ ముప్పై రోజుల గడువు ముగియకముందు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6, 7, 8, సెక్టార్ 5, IMTmanesap, జిల్లా గుజరాస్ (హర్యానా), పిన్‌కోడ్-122050 వద్ద రిజిస్ట్రార్ కనుచూపులకు దరఖాస్తు చేయబడుతుంది. అంటే **M/s. DR. VARMA'S LABS** అనే భాగస్వామ్య సంస్థను షేర్ల ద్వారా సరిహద్దుగా పరిమితం చేసిన కంపెనీగా చాప్టర్ XXI, పార్ట్ I కింద నమోదు చేయవలసున్నారు.

**1.** ఆ కంపెనీ ప్రధాన ఉద్దేశ్యాలు కొన్ని ఈ విధంగా ప్రతిపాదించడం అయినది:- ఓషధ ఉత్పత్తుల తయారీ, వాణిజ్యం మరియు ఇతర వైద్య పరికరాల పరిశ్రమలో కార్యకలాపాలు నిర్వహించుట.

**2.** ప్రతిపరిపాలనా ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రతిని H.No. 5-35/205/B, శక్తిపురం, మనికాంత వెయిట్ బ్రిడ్జ్ సమీపం, IDA కుకట్‌పల్లి, మెదక్, తెలంగాణ, భారతదేశంలోని కార్యాలయంలో పరిశీలించవచ్చు.

**3.** ఈ దరఖాస్తుకు వ్యతిరేకంగా ఎవరైనా వాక్యపూర్వకంగా తమ అభ్యంతరాన్ని రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, IICA, ప్లాట్ నం. 6, 7, 8, సెక్టార్ 5, IMTmanesap, జిల్లా గుజరాస్ (హర్యానా), పిన్‌కోడ్-122050 వద్ద ఇరవై ఒక రోజుల లోగా (ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి) తెలపవచ్చు; ఒక ప్రతిని కంపెనీచే రిజిస్టర్డ్ ఆఫీసుకూ పంపించవలెను.

**తేదీ: 02 సెప్టెంబర్ 2025** అరచేతుల్లో:
వెంకట సత్య వర్మ నిడదవోలు, మేనేజింగ్ పార్టనర్
గిరిజా నిడదవోలు, పార్టనర్



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
ఇం.నం.15-8-1105, మొదటి అంతస్థ, వరదయ్య నగర్, మమతా హాస్పిటల్ రోడ్, ఖమ్మం-507002, ఫోన్: 08742-298955, సెల్ నం. 7625079213
E-mail:khammam@canfinhomes.com, Web.www.canfinhomes.com

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం. 54 ఆఫ్ 2002) సెక్షన్ 13(2) క్రింద

టు,
1. శ్రీ తిప్పిరెడ్డి సౌజన్య తండ్రి తిప్పిరెడ్డి పిచ్చిరెడ్డి వృత్తి: బిజినెస్ (రుణగ్రహీత)
2. శ్రీమతి తిప్పిరెడ్డి లీలావతి భర్త తిప్పిరెడ్డి పిచ్చిరెడ్డి, వృత్తి: బిజినెస్ (సహ-రుణగ్రహీత)
ఇం.నం. 9-16/3/12, రెడ్డిపల్లి, మారెమ్మ టెంపుల్, పల్లెగూడెం రెవెన్యూ, ఖమ్మం-507002

నం. 1 & 2 మీ ఇద్దరికీ చెందిన ఈ క్రింది ఆస్తిని తనఖా భద్రతతో మా బ్రాంచ్ నుండి గృహ రుణం పొందారు. మీ నుండి 03-09-2025 నుండి కాంట్రాక్ట్ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీతో పాటు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు **రూ.23,32,229/- (ఇరవై మూడు లక్షల ముప్పై రెండు వేల రెండు హండ్రెడ్ ఇరవై తొమ్మిది మాత్రమే)** మొత్తం బకాయి ఉంది.

**తనఖా పెట్టిన ఆస్తి షెడ్యూల్**

1. ఖమ్మం జిల్లా, పల్లెగూడెం రెవెన్యూ గ్రామం, ఎం వెంకటాయపాలే జిపి, రెడ్డిపల్లి, మారెమ్మ ఆలయం వద్ద (సర్వే నం. 66/A లోని ఇంటి నంబర్ 9-16/3/12 లోపల మరియు వెలుపల, 505-84 చ.మీటర్లకు సమానమైన 605-00 చదరపు గజాల విస్తీర్ణంలో యొక్క యావత్తు మరియు సరిహద్దులో) **తూర్పు:** ఎ. లచ్చి రెడ్డి ఖాళీ స్థలం, **పశ్చిమం:** జి.పుల్లమ్మ ఖాళీ స్థలం, **ఉత్తరం:** కె.స్వరూప ఖాళీ స్థలం, **దక్షిణం:** రోడ్డు.

సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 (2) కింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది అందించబడకుండా తిరిగి ఇవ్వబడింది. అందువల్ల, చట్టం ప్రకారం దిగువ సంతకందారు ఈ నోటీసులను వారి చివరి చిరునామాల ప్రాంగణంలో అతికించడం జరిగింది. అందుకే ఈ పేపర్ ప్రచురణ. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, NHB మార్గదర్శకాల ప్రకారం 29-08-2025న ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు 03-09-2025 నుండి ఒప్పంద వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని మిమ్మల్ని కోరడం జరుగుతుంది, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న భద్రతను అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతలు / హామీదారులు దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

తేది: 03-09-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెన్ ఫిన్ హోమ్స్ లి.



Canara Bank
A Government of India Undertaking
సిండికేట్ Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్,** గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్
రైల్ నిలయం పక్కన, సికింద్రాబాద్-500 026
E MAIL : cb2752@canarabank.com,
PH : 040- 27725260, 27725259

**అమ్మకపు నోటీసు**

**Ref:SN/HL/2752/SEPTEMBER-2025-26** **Date: 02-09-2025**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా సాధారణ ప్రజలు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా **1. M/sహైమావతి లాబొరేటరీస్, ప్రొపై: శ్రీ కె యశ్వంత్ సరోజ్ చౌదరి** ప్లాట్ నం. 26/బి బయోటెక్ పార్క్ ఫేజ్ 3 కరకపట్ల ములుగు మండలం సిద్దిపేట్, తెలంగాణ. **2. శ్రీ కె. యశ్వంత్ సరోజ్ చౌదరి** (లేట్ శ్రీ కుంభ హైమావతి చట్ట వారసులు), తండ్రి లేట్ కె రంగా రావు, 28-194 (ఓల్డ్) 19-1-71, దార వారి రైస్ మిల్ రోడ్, జంగారెడ్డిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447. **(రుణగ్రహీతలు) నుండి కెనరా బ్యాంక్ ఎఆర్ఎం బ్రాంచ్ హైదరాబాద్ వారికి చెల్లించాల్సిన రూ. 1,44,32,107.00/- (రూపాయలు ఒక కోటి నలభై నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఒక వంద ఏడు మాత్రమే)** ప్లస్ 02-09-2025 నుండి వడ్డీ మరియు ఇతర బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకొనేందుకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని, హైదరాబాద్‌లోని కెనరా బ్యాంక్ యొక్క ఉప్పల్ బ్రాంచ్ అధీకృత అధికారి దాని నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనాన్ని చేసుకున్నారు అనతరం ఫాలోఅప్ కోసం ఎఆర్ఎం బ్రాంచ్ హైదరాబాద్ వారికి బదిలీ చేయడం జరిగింది ఆ స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది"** ప్రాతిపదికన **18-09-2025**న అమ్మడం జరుగుతుంది.

**1.లేట్ శ్రీమతి కుంభ హైమావతి** భర్త లేట్ కె రంగారావు 28-194(పాతది) 19-1-71 దారా వారి రైస్ మిల్ రోడ్, జంగా రెడ్డి గూడెం పశ్చిమ గోదావరి జిల్లా -534447.

**కుంభ యోగేష్ భూషణ్ చౌదరి (లేట్ కుంభ హైమావతి యొక్క చట్టపరమైన వారసుడు)** తండ్రి లేట్ కె రంగారావు, 28-194(పాతది) 19-1-71, దారా వారి రైస్ మిల్ రోడ్, జంగా రెడ్డి గూడెం - 534447 **(హామీదారులు)**

**వేలం తేదీ & సమయం : 18-09-2025, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు.**
(అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కరికి 5 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపుతో)

**ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామం & మునిసిపాలిటీ, దారావరి రైస్ మిల్లు వీధి వద్ద సర్వే నెం. 340 విస్తీర్ణం 300 చదరపు గజాలు,ఇంటి నెం.17-13-424 (పాత డోర్ నెం.19- 01-71) యొక్క యావత్తు. **సరిహద్దు: ఉత్తరం: కత్తుల్ల విజయ్ లక్ష్మి దక్షిణం: 60 అడుగుల పంచాయతీ రోడ్డు, తూర్పు: 45 అడుగుల పంచాయతీ రోడ్డు, పశ్చిమం: 45 కొంకల దుర్గారావు మరియు ఇతరులు.**

**రిజర్వ్ ధర రూ. 83,75,400/-** **ఇ.ఎండి రూ .8,37,540/-**

**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను 15.09.2025న సా॥ 5.00 గం॥లు లేదా అంతకుముందు జమ చేయాలి**

* బ్యాంకుకు తెలిసినంతవరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.
* ఆస్తి బ్యాంక్ యొక్క సింబాలిక్ స్వాధీనంలో ఉంది.

**అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి, ARM బ్రాంచ్ కెనరా బ్యాంక్, ఫోన్ నంబర్ 040-27725283, 259, 260 ను సంప్రదించవచ్చు.**

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (BAANKNET) మొబైల్ నంబర్ 8291220220 ను సంప్రదించండి
ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com వెబ్‌సైట్: www.baanknet.com

**1) వేలం విధానం: ఇ-వేలం, వేలం స్థలం: ఆన్‌లైన్ (www.baanknet.com) 2) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) మల్టిపుల్స్‌లో మెరుగుపరుచుకోవాలి. "ఆన్‌లైన్" వేలం ముగింపులో అత్యధిక బిడ్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా నిర్ధారణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. 3) ఆస్తి తనిఖీ తేదీ & సమయం: 17/09/2025న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య. 4) ఉద్దేశించిన బిడ్డర్లు www.baanknet.com పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి మరియు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందాలి. కాబోయే బిడ్డర్ సర్వీస్ ప్రొవైడర్ నుండి E-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చు. PSB అలయన్స్ (BAANKNET) మొబైల్ నంబర్ 8291220220 ని సంప్రదించండి ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com 5) రిజర్వ్ ధరలో 10% EMD మొత్తాన్ని M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (Baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా జమ చేయాలి లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా ఆ చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా EMD ని జమ చేయాలి.**

తేదీ: 02-09-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



ICICI Home Finance

**కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

బ్రాంచ్ ఆఫీస్: బ్రాంచ్ ఆఫీస్: మొదటి అంతస్తు, యూనిట్ నం. 5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి.నం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004, బ్రాంచ్ ఆఫీస్: 54-20-1B, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నెం. 2, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్- 520007, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్ 5వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం ఎ.పి.-530016. బ్రాంచ్ ఆఫీస్: డోర్ నంబర్ 23-8-156/A, 1వ అంతస్తు, R. R. ఎన్‌క్లేవ్ న్యూ బాలాజీ కాలనీ, A.I.R. బైపాస్ రోడ్, ICICI బ్యాంక్ పైన, తిరుపతి-517502., బ్రాంచ్ ఆఫీస్: ICICI HFC, డాక్టర్ ఎన్. వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533001., బ్రాంచ్ ఆఫీస్: నార్త్ సైడ్, మొదటి అంతస్తు, ప్లాట్ నం. ఎ 36, 2వ బ్లాక్, 76-1-4, లలితా భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-II, రాజమహేంద్రవరం, ఎపి-533103, బ్రాంచ్ ఆఫీస్: సుప్రియా టవర్స్, 1వ అంతస్తు, డి. నెం. 5-37-155, 4/15 బ్రాడిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002.

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ఎస్ మహమ్మద్ రఫీ (రుణగ్రహీత) ఫకీర్ షాను (సహ-రుణగ్రహీతలు) Lan No.LHTRU00001440464 | S No 348/2, బండకాడపల్లె దగ్గర, కొత్తపల్లె పంచాయతీ, మదనపల్లె మండలం, చిత్తూరు జిల్లా, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 510507 | రూ. 16,78,671/- ఆగస్టు 30, 2025 | రూ. 12,41,528/- / రూ. 1,24,153/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | పసుమర్తి విజయ కుమారి (రుణగ్రహీత) తేళ్ల సురేష్ (సహ-రుణగ్రహీతలు) Lan No. LHGTR00001475875 & LHGTR00001475877 | డోర్ నెం. 3-19 చర్చి S C కాలనీ దగ్గర, కొరిసపాడు గ్రామం మరియు మండలం, D No. 100, ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్- 523212 | రూ. 16,05,927/- ఆగస్టు 30, 2025 | రూ. 20,84,940/- / రూ. 2,08,494/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | అడపాల వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) జలసుర్తపు ఆదిలక్ష్మి (సహ-రుణగ్రహీతలు) Lan No. LHGTR00001504900 | RCC రూఫ్డ్ హౌస్ బేరింగ్ డోర్ నెం.4-42 కొచ్చెర్ల గ్రామం, కొచ్చెర్ల గ్రామ పంచాయతీ, ఈపూరు మండలం, పల్నాడులో జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522649. | రూ.16,28, 669.00/- ఆగస్టు 30, 2025 | రూ. 12,74,130/- / రూ. 1,27,413/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | చిత్రాడ ఈశ్వరరావు (రుణగ్రహీత) వెంకట లక్ష్మి చిత్రాడ (సహ రుణగ్రహీతలు) Lan No. LHVPM00001359169 | పాయకాపురం విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 ఆర్ ఎస్ నెం. 18/1, 1912B, 19/2C లో ఉన్న ASR ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 103, ఫ్లాట్ నెం. 105, 105A, 1056, సమీప డోర్ నం. 77-133-2 | రూ. 27,38, 374.00/- ఆగస్టు 30, 2025 | రూ. 26,89,200/- / రూ. 2,68,920/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | మెగావత్ బాలాజీ నాయక్ (రుణగ్రహీత) మెగావత్ రోజా (సహ-రుణగ్రహీతలు) Lan No. LHVJW00001365404 | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలం, జయంతిపురం గ్రామంలో ఉన్న R S నెం: 36/2లో డి నం. 1-91 ప్లాట్ నెం. 2A భాగం మరియు ప్లాట్ నెం: 3 (ఉత్తరం వైపు) ఉన్న RCC రూఫ్డ్ ఇల్లు అంతా. | రూ.11,19, 185.00/- ఆగస్టు 30, 2025 | రూ.23,58, 720/- / రూ. 2,35, 872/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | గంగపట్టణం సరిత (రుణగ్రహీత) గంగపట్టణం రత్నం (సహ-రుణగ్రహీతలు) Lan No. LHNEL00001298537 & LHNEL00001373807 | ఫ్లాట్ నెం.201, రెండవ అంతస్తు, చాముండేశ్వరి నిలయం అపార్ట్‌మెంట్, నెల్లూరు బిట్ 2లోని ఎస్. నెం. 797, 798, డి. నెం. 16/3/1829 దగ్గర, యనమలవారి దిన్నె నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524002. | రూ. 24,32,208/- ఆగస్టు 30, 2025 | రూ. 26,81,100/- / రూ. 2,68,110/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | చల్లా బాల స్వామి (రుణగ్రహీత) పి లక్ష్మి (సహ-రుణగ్రహీతలు) Lan No.LHTRU00001499720 | S. నం. 463, T రంగంపేట, గ్రామకంతం, తేనేపల్లి గ్రామం, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 510507 | రూ.17,07, 804.00/- ఆగస్టు 30, 2025 | రూ. 19,93,410/- / రూ. 1,99,341/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 8. | చింతలపూడి మణికంఠస్వామి (రుణగ్రహీత) చింతలపూడి సూర్యకళ (సహ-రుణగ్రహీతలు) Lan No. LHKKN00001524751 & LHKKN00001524753 | S. నం. 122/3, 123/1, 2A, 2C, 2D, కరకుదురు గ్రామం మరియు పెదపూడి మండలం, RC పురం బజార్, రామచంద్రపురం ఆంధ్రప్రదేశ్- 533255 | రూ. 2,280, 508/- ఆగస్టు 30, 2025 | రూ. 21,27,870/- / రూ. 2,12,787/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 9. | అనిల్ కుమార్ అడిపే (రుణగ్రహీత) శాంతి స్వరూపా రాణి అడిపే (సహ-రుణగ్రహీతలు) Lan No. LHGTR00001439022 | ఫ్లాట్ నెం 04, 3వ అంతస్తు, మా ప్లాజా గ్రూప్ హౌసింగ్, నల్లపాడు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002 | రూ.34,33, 092.00/- ఆగస్టు 30, 2025 | రూ. 27,21,600/- / రూ. 2,72,160/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 10. | షేక్ అమీర్ (రుణగ్రహీత) షేక్ కరీమూన్ (సహ-రుణగ్రహీతలు) Lan No. LHGTR00001566772 & LHGTR00001567307 | పసుమర్రు గ్రామంలో, రంగన్నపాలెం చిలకలూరిపేట మున్సిపాలిటీ చిలకలూరిపేట, ఉప జిల్లా. నరసరావుపేట, రెజి. జిల్లా. పలనాడు, జిల్లా Ap, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522616 వద్ద అసిస్ట్ నం. 1020024240, బేరింగ్ డోర్ నెం 31-259/A, డోర్ నెం 31-259 దగ్గర, బ్లాక్ నెం. 31 యొక్క యావత్తు. | రూ. 13,85, 235.00/- ఆగస్టు 30, 2025 | రూ. 13,17,060/- / రూ. 1,31,706/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 11. | ఫాహిమా షేక్ (రుణగ్రహీత) షేక్ నసీమాబేగం, (సహ-రుణగ్రహీతలు) షేక్ వసీం (సహ-రుణగ్రహీతలు Lan No. LHVJW00001550052 | డోర్ నెం. 18-211, Asst No 11562, ఆర్.ఎస్.నం.14 ఎనమలకుదురు గ్రామపంచాతీ, వైఎస్ఆర్ తాటిగడప మున్సిపాలిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520009 | రూ. 26,00, 349.00/- ఆగస్టు 30, 2025 | రూ. 23,66,820/- / రూ. 2,36,682/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 12. | కట్టా పవన్ కుమార్ (రుణగ్రహీత) వాసంశెట్టి ఫణి వెంకట లక్ష్మి (సహ రుణగ్రహీతలు) Lan No. LHKKN00001496620 & LHKKN00001496621 | గుబ్బల వారి వీధి,ఆర్‌సి పురం బజార్, రాజమండ్రి ఆంధ్రప్రదేశ్- 533150 ఆర్.ఎస్.నం. 442/1ఎ1, RCC రూఫ్డ్ D No 7-2-29/6 యావత్తు | రూ. 25,01, 114/- ఆగస్టు 30, 2025 | రూ. 69,82,200/- / రూ. 6,98,220/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 13. | కంచుస్తంభం వెంకటేశ్వరరావు (రుణగ్రహీత) కంచుస్తంభం మాణిక్యం, (సహ-రుణగ్రహీతలు) కంచుస్తంభం మంగతాయారు (సహ-రుణగ్రహీతలు) Lan No. LHRJY00001397358 LHRJY00001397360 | డి నెం 4-64, నాగులంక, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్- 533150 | రూ. 11,83, 192/- ఆగస్టు 30, 2025 | రూ. 19,46,430/- / రూ. 1,94,643/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 14. | శ్రీరామ్ పద్మనాభం (రుణగ్రహీత) ఎస్ సరస్వతి, (సహ రుణగ్రహీత) శ్రీరాములు కిరణ్ కుమార్ (సహ రుణగ్రహీత) Lan No. LHTRU00001336860 | దుర్గా సముద్రం విలేజ్ తిరుపతి రూరల్ చిత్తూరు జిల్లా తిరుపతి ఆంధ్ర ప్రదేశ్- 517502 గ్రామకంటం సర్వే నెం. 124/6 ఆర్‌సిసి స్ట్రక్చర్డ్ హౌస్ బేరింగ్ డి నెం. 6-32 యావత్తు | రూ. 8,30, 388.05/- ఆగస్టు 30, 2025 | రూ. 19,72,350/- / రూ. 1,97,235/- | సెప్టెంబర్ 12, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | సెప్టెంబర్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు సెప్టెంబర్ 18, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.

కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో సెప్టెంబర్ 18, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సెప్టెంబర్ 18, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.

తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.

అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : సెప్టెంబర్ 03, 2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

## ఘనంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

**బొమ్మెర గ్రామంలో జెండా ఆవిష్కరణ**

**సిపిఎం పార్టీ మండల నాయకులు సోమసత్యం**

పాలకుర్తి, సెప్టెంబర్ 02(సాక్ష్యం న్యూస్): సెప్టెంబర్ ఒకటి నుండి 17 వరకు జనగామ జిల్లాలో జరుగుతున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను మండలంలోని బొమ్మెర గ్రామంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం





ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం బొమ్మెర గ్రామంలో పార్టీ సభ్యులు సానుభూతి పరులు హాజరుకాగా పార్టీ జెండాను గుర్రం కుమార్ ఆవిష్కించారు. జనగామ జిల్లాలో 1946 నుండి 1951 వరకు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టము ప్రపంచ చరిత్రలోనే పేరు ప్రఖ్యాతి పొందిందని అన్నారు. సామాన్య పేద ప్రజలపై దొరలు భూస్వాములు సాగిస్తున్న ఆగడాలు, అఘాయిత్యాలకు, దాడులకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ , దొడ్డి కొమురయ్య, షేక్ బందగి వంటి ఎందరో పోరాట వీరులు ఎదురొడ్డి పోరాడి అమరులైనారని తెలిపారు. వారి పోరాట ఫలితంగానే నిజాం సంస్థానం ప్రభువుల కబ్జాకోరల నుండి తెలంగాణ స్వాతంత్రం సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ కామ్రేడ్ దివంగత గొట్టిపర్తి ఎల్లయ్య సతీమణి మల్లమ్మ ను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుల కొమురయ్య, ఒగ్గుల లక్ష్మణ్, గొట్టిపర్తి యాకయ్య, బిక్షపతి, సోమళ్ళు, ఎల్లయ్య, మానుపాటి రాజు, శివరాత్రి ఉప్పలయ్య, ఆలకుంట్ల సాయిలు, మాదరాజు అశోక్, శివరాత్రి లచ్చమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇంటింటికి జనసేన

**అవినీతి లేని సమాజమే లక్ష్యంగా అడుగులు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు**

**పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి**

**పాలకుర్తి బిసీ హాస్టల్ లో ఘనంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**

**మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ**

పాలకుర్తి, సెప్టెంబర్ 02(సాక్ష్యం న్యూస్): జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా



నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాలకుర్తి మండల బిసి బాలుర హాస్టల్ లో పిల్లలకి దోమతెరలు అందించారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి జనసేనానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీని కూడా తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చేలా ఇంటింటికి జనసేన పార్టీ నినాదాలను తీసుకెళ్లేలా కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు. అవినీతి లేని సమాజమే లక్ష్యంగా జనసేనాని ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆకుల సైదులు, మాదరాజు అశోక్, బండి ప్రశాంత్, భూక్య బాలునాయక్, కళ్యాణ్, పూజారి సాయికిరణ్, మారోజు సాయి, వడ్లకొండ శ్రావణ్, సోమ సాయి, గుండె మనోజ్, మహేష్ తదుపరిలు పాల్గొన్నారు.

## బోడామృతండా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో బోడామృతండా



యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బోడామృతండా యూత్ సభ్యులు చరణ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, భాస్కర్, సాయి కుమార్, రాజా, వినోద్, సంతోష్, పవన్, దేవిలాల్, తిరుపతి లడ్డు, నరేష్, మహేష్, దిలీప్, నిఖిల్,సురేష్, సాయి, పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.

# మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్2 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బాలుల, హాస్టల్ ప్రారంభించి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అనంతరం ఆయన మాట్లాడుతూ మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు, ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి



ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.



వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు. మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో



భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును అపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం అభివృద్ధి ప్రదాత వేగినాటి కోటయ్య

**ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు**

**తనయుడు వేగినాటి శ్రీనివాసులు చౌదరి చేతుల మీదుగా తండ్రి 35 వ వర్ధంతి వేడుకలు**

**తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా వేగినాటి కోటయ్య వర్ధంతి వేడుకలు నిర్వహణ**

ఒంగోలు, సాక్ష్యం బ్యూరో ఇంచార్జీ: మంగళవారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో తెదేపా నాయకులు వేగినాటి శ్రీనివాసులు చౌదరి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి " గూడూరి ఎరిక్షన్ బాబు " ముఖ్య అతిథిగా హాజరై ఎర్రగొండపాలెం శాశ్వత అభివృద్ధికి ప్రదాత,తెదేపా తొలినాళ్ల క్రియాశీల నాయకులు,మాజీ సమితి ప్రెసిడెంట్ ,బహు ప్రజ్ఞానశాలి " వేగినాటి కోటయ్య " 35వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకెళ్తే ముందుగా " వేగినాటి కోటయ్య " స్వగృహంలో ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి " గూడూరి ఎరిక్షన్ బాబు " వేగినాటి కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎర్రగొండపాలెం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేగినాటి కోటయ్య వర్ధంతి సభ ప్రాంగణం అంతయు ముఖ్య అతిథులుతో,వేగినాటి కోటయ్య అనుచరులతో, కార్యకర్తలతో,అభిమానులతో కిక్కిరిసిపోయింది. సభాధ్యక్షులుగా వేగినాటి శ్రీనివాసులు చౌదరి వ్యవహరిస్తూ ముఖ్యఅతిథి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబును ఆహ్వానించడం అయింది. తదుపరి ముఖ్య నేతలందరూ సభవేదిక పై కూర్చోవడం జరిగింది.



ముఖ్య అతిథి గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవంలో నటకిరీటం,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు " నందమూరి తారక రామారావు " పిలుపుమేరకు అప్పటికే లాయర్ వృత్తిలో నిరుపేద ప్రజలకు సేవే లక్ష్యంగా నిమ్మిగ్నమైన వేగినాటి కోటయ్యకు ఎన్టీఆర్ సూచించిన " సమాజమే దేవాలయం..ప్రజలే నా దేవుళ్ళు " అన్న పిలుపుకు మంత్రముగ్ధుడై ఒక్కసారిగా తన ప్లీడర్ వృత్తికి కూడా స్వస్తి చెప్పి నందమూరి అడుగుజాడల్లోనే నా ప్రయాణం అంటూ ఆయన ఆద్యాంత జీవితమంతా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు అంటూ ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్, నియమితులైన ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు చౌదరి,మాజీ మండల అధ్యక్షులు ఎం సి హెచ్ మంత్రు నాయక్,నియోజకవర్గ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్యాల వెంగళ్ రెడ్డి,పుల్లలచెరువు మండలం మాజీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, తెదేపా కాపు సంక్షేమ సంఘం నాయకులు తోట మహేష్ నాయుడు,సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య చౌదరి,మాజీ ఎంపిటిసి మెడబలిమి అచ్యుత రావు,తెదేపా పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు చేదూరి లక్ష్మయ్య,తెదేపా సీనియర్ నాయకులు,పట్టణ తెదేపా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మూడమంచు బాలయ్య యాదవ్ ,మూడమంచు.వెంకటేశ్వర్లు యాదవ్, ఎర్రగొండపాలెం సొసైటీ అధ్యక్షులు యాపర్తి వీరయ్య యాదవ్,మూడమంచు శ్రీనివాస్ యాదవ్ ,మూడమంచు గురవయ్య యాదవ్ ,మూడమంచు జాన్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్**

**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య





ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్ సంగన్న, రాజు పాండు శేఖర్ కిరణ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో జిల్లాలో భారీ విపత్తులను అధిగమించే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మాణాలు

మెదక్ జిల్లా ప్రతినిధి , ( సాక్ష్యం న్యూస్ ), సెప్టెంబర్ 2: మంగళవారం చేగుంట మండల కేంద్రంలో అనంతసాగర్ గ్రామంలో వర్షాల తాకిడికి దెబ్బతిన్న ఇండ్లను, ఇబ్రహీంపూర్ లో రోడ్డు మరమ్మత్తులకు గురైన దానిని సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు వరదల వలన అపార నష్టం వాటిల్లిన మేరకు క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలు జరుగుతున్నాయన్నారు హవేలీ ఘన్పూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట పెద్ద మండలాల్లో పెద్ద ఎత్తున వరద నష్టం వలన కల్వర్టులు కాజ్వే వేలు, రోడ్లు కోతలకు గురైనవని వివరించారు. తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 1000 ఇల్లు , పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు, చాలా చోట్ల ఉన్నాయని అంచనాల ప్రకారం నష్టపరిహారం



అందిస్తామని వివరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు వరదలు వలన వాగులు వంతెనలు వరద ఉధృతితో ప్రమాదకరస్థాయితో ప్రవహిస్తాయని దాటే ప్రయత్నం చేయకూడదని స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ బాధ్యతగా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకోవాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమ నిర్వహిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ ఆశలు ఏఎన్ఎం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే చికిత్సల నిమిత్తం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

# యూరియా కోసం రైతుల ఆందోళన




**ఖానాపురం సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్ ) :** యూరియా ఎరువుల కొరతతో రైతులు ఆందోళన బాట పట్టారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం, బుదరావుపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం ఈ పరిస్థితి నెలకొంది. యూరియా కోసం ఎదురు చూసి విసిగిపోయిన రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఈ నేపథ్యంలో 365 జాతీయ రహదారిని దిగ్బంధించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తమ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి, అధికారులకు తమ గోడు విన్నవించుకోవ డానికి, తక్షణమే యూరి యా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందో ళన చేపట్టారు. గూడురు వైపు వెలుతున్న యూరియా లోడ్ తో వెలుతున్న రెండు లారీలను అడ్డగించి ,బస్తాలను దించే ప్రయత్నం చేశారు. అప్పటికే అక్కడి చేరుకున్న దుగ్గొండి సీఐ సాయిరమణ ,ఖానాపురం ఎస్ ఐ రఘుపతి రైతుల నుంచి లారీలను పోలీసుల బందోబస్తు నడుమ పంపించేశారు. యూరియా అందకపోతే తమ పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు.

### గణనాథుడికి ప్రత్యేక పూజలు

# నిర్వహించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్




**చౌటుప్పల్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామంలో లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి , అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉష్కా గుల సురేష్, బాలగోని శ్రీకాంత్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఉష్కాగుల శ్రీశైలం, బొమ్మిరెడ్డి శేఖర్ రెడ్డి, నల్ల శ్రీశైలం, ఉ ష్కాగుల రాకేష్, మనోహర్, ఉష్కాగుల అజయ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు పై

# తప్పుడు ప్రచారం మానుకోవాలి

– బీఆర్ ఎస్ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు



**ఖానాపురం సెప్టెంబర్ 2( సాక్ష్యం న్యూస్ ) :** కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సిబిఐ కి అప్పగించడం కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని వరంగల్ జిల్లా ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్ర రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. సిబిఐ విచారణ పేరుతో కెసిఆర్ ,హరీష్ రావు లను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని ఇందుకు కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్టాన్ని మంట కలపడమే కాకుండా ఈ అంశాన్ని సిబిఐ విచారణకు సిఫార్సు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుట్రలను బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వానికి సిబిఐ అస్త్రంగా మారి ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతుందిఅంటున్న రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పై తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు.

### నీటి సమస్యను తీర్చడానికి సొంత నిధులతో

# బోరు మోటర్ అందజేసిన అపర భగీరథుడు

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ఐదు రోజుల నుండి 2,7.8.9.వార్డుల ప్రజల కు నీటి సమస్య తో బాధపడుతున్నారు. ఆ విషయమును పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు జట్ పంపు కొత్త బోరు మోటర్ ను, సొంత నిధుల నుండి 15000.వేలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉ ప సర్పంచ్ రాజీ పేట పద్మా వెంకటేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య, వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ,వంజరి కొండల్, మరియు సీనియర్ నాయకుడు,బాసంపల్లి రామాగౌడ్ దడువై అశోక్,దొడ్ల అశోక్,కమలయ్య గారి యాదగిరి, గౌడిగూడెపు నర్సింలు, కొత్తపేట రాములు,బండ అంజయ్య, క్యాసని, వెంకటేష్, కమలయ్య గారి నర్సింలు, శేషని లచ్చయ్య, వజ్జ వెంకటేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

– వరంగల్ జిల్లా వైద్యాధికారి సాంబశివరావు



**వరంగల్ ( సాక్ష్యం న్యూస్ ) :** వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్. మౌనిక పల్లె దవాఖాన వైద్యులు, ఫార్మర్స్ ఆఫీసర్ రాజేందర్, పిఎచ్ఎన్. నిర్మల, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, వరలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ లు , సిబ్బంది పాల్గొన్నారు.

# నిద్ర మత్తులో 'ఇరిగేషన్ అధికారులు

- అక్రమ వెంచర్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సిఆర్ఆర్ నిమ్స్ బ్యూరో వెంచర్ల యజమన్యం పై చర్యలు తీసుకోవాలి
- నాగల్ గిద్ద మండలంలో రియల్ ఎస్టేట్ మాఫియా అరికట్టాలి
- చెరువులు కుంట డ్యాం కబ్జా చేసి భూస్థాపితం చేసిన సిఆర్ఆర్ వెంచర్ యజమానిపై చర్యలు తీసుకోవాలి
- చెరువుకుంట చెక్ డ్యాం కబ్జ చేసిన వెంచర్ల పై చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతికి వినతి పత్రం

అందజేసి కలెక్టర్ కార్యాలయం వద్ద రిసీవ్డ్ తీసుకొని చూపిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 02( సాక్ష్యం న్యూస్ )** ఈ సందర్భంగా సిపియం పార్టీ డివిజన్ కార్యదర్శి మన్ రమేష్ మాట్లాడుతు నాగలిగిద్ద మండలం ముక్తపూర్ మన ఊరు నిమ్స్ బ్యూరో,మరియు వల్లూర్ సి ఆర్ ఆర్ రియల్ ఎస్టేట్ యజమాన్యం చెరువులు చెక్ డాం ల పక్కన వందల ఎకరాలు కొనుగోలు చేసి చెరువులు చెక్ డాం ల ను కబ్జా చేయడం జరిగింది దీంతో వెంచర్ పేరుతో గుంటల లెక్క డెవలప్మెంట్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తున్నారు కొనుగోలు చేసేవారికి ఒక దగ్గర భూమి చూయించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ చేయిస్తున్న పరిస్థితి ఉందన్నారు ఈ ఘటన గత నెలల్లో జరిగింది కొనుగోలు చేసిన వారి గుంట ల భూమిలో ఎర్రచందనం మలాబార్ లాంటి చెట్లు పెట్టి 50% లాభాలు ఇస్తామని మోసం చేస్తున్నారని చెట్లు పెంచిన వెంచర్ చూయించి చెట్లు లేని వెంచర్ రిజిస్ట్రేషన్ చేయించడం అంటే మోసం చేయడమే కదా అన్నారు కాబట్టి ఈ వెంచర్ల లో చెరువు కుంటలు చెక్ డ్యాములు రియల్ ఎస్టేట్ యజమాన్యాలు భూస్తాపితం చేస్తున్నారనిఇంత జరిగిన అధికారులు నిద్ర మత్తులో ఉ ఒడడం విడ్డూరంగా ఉందని అన్నారు ఇప్పటికైనా ఉ న్నతాధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంచర్లపై సందర్శించి అక్రమంగా నిర్మించిన వెంచర్ల యజమాన్యాలపై క్రిమినల్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది లేనియెడల ఉద్యమం చేస్తామని తెలిపారు. సిపియం నాయకులు కాన్షిరాం శ్రీనివాస్ రాము రామలాల్ నతీష్ ఉన్నారు.

# పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలి

– ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రమేష్, వెంకన్న



**వరంగల్ సెప్టెంబర్ 2(సాక్ష్యం న్యూస్ ) :** పాశ్చాత్య విష సంస్కృతిని విడనాడాలని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మైదంశెట్టి రమేష్ ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న నిర్మాణ బాధ్యులు వనం సుధాకర్ పిలుపునిచ్చారు . వరంగల్ అండర్ బ్రిడ్జి లోని ఓంకార్ భవన్ లో చిర్ర రాజేష్ కన్నా అధ్యక్షతన జరిగిన ఐక్య ప్రజానాట్యమండలి ఉ మ్మడి వరంగల్ జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ప్రజా కళలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .వీడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు .సమాజంలో జరుగుతున్న దౌర్జన్యాలపై యూ పీ ఎన్ ఎం ప్రజా కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి అగ్ర భాగాన నిలవాలన్నారు .సాంస్కృతిక ఉద్యమాల ద్వారానే సమాజ మార్పు సంభవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులు గా కొత్తకొండ రాజమౌళి ,ప్రధాన కార్యదర్శిగా చిర్రా రాజేష్ కన్నా ,ఉపాధ్యక్షులుగా మంద రవి ,సహాయ కార్యదర్శిగా దాసారపు అనిల్ ,గూడ సురేష్ ,జగపతి ,కోశాధికారిగా హంసా రెడ్డి ,కమిటీ సభ్యులుగా నీల రవీందర్ అప్పదాసు అశోక్ గుర్రం రవి ,సుహాసిని , జను యుగేందర్ ,సునీల్ తదితరులు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దారపు రమేష్ మాలోతు సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

– గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి
20 వేలు సొంత నిధులు అందజేసిన పిఏసిఎస్ చైర్మన్
– చింతల వెంకటరామిరెడ్డి



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట్ మండలం గోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శివంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. క్రీడాకారుల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రయాణ ఖర్చుల కోసం తన సొంత నిధుల నుండి అక్షరాలా 20,000 వేలు రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడలలో రాణించడం గర్వకారణం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన పెంపొందుతాయి. రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లేలా మన విద్యార్థులు కష్టపడాలిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి, పాఠశాల సిబ్బంది, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి

# రోహిత్ ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నేత

– మెదక్ నియోజకవర్గంలో రోడ్ల పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం) 2 సెప్టెంబర్** అవుతున్నాయి వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులను అత్యంత వేగంగా పునరుద్ధరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మెదక్ ఎమ్మెల్యే మ్యునంపల్లి రోహిత్ అన్న ఆదేశించారు. ఆయన ప్రత్యేక పర్యవేక్షణలో అధికారులు 24 గంటలు శ్రమిస్తూ రోడ్ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నారు. పూర్తయిన మరియు జరుగుతున్న ప్రధాన రహదారి పనులు: ౹ాఔణ% రోడ్ నుండి గజిరెడ్డిపల్లి పల్లి వరకు రహదారి పునరుద్ధరణ పనులు యుద్ధప్రతాపంలో కొనసాగుతున్నాయి. ౨బురుగుపల్లి గ్రామ ప్రవేశద్వారం వద్ద రహదారి మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. మెదక్–భోధన్ పీడబ్ల్యూడీ రోడ్ నుండి మెదక్–సిద్ధిపేట పీడబ్ల్యూడీ రోడ్ వరకు లింగసంపల్లి తండా వద్ద రహదారి పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. మెదక్ నియోజకవర్గంలోని మిగిలిన దెబ్బతిన్న అన్ని రహదారులపై కూడా పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. మ్యునంపల్లి రోహిత్ అన్న గారి కృషి: ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్న సంకల్పంతో రోహిత్ అన్న ప్రతి పనిని పర్యవేక్షిస్తూ, అధికారులకు నిరంతరం సూచనలు చేస్తున్నారు. "ప్రజల సౌకర్యం మా ప్రథమ కర్తవ్యమని" ఆయన స్పష్టం చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు తిరిగి సక్రమంగా అందుబాటులోకి వచ్చే వరకు అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ౨ మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

### కోదండ రామస్వామి దేవాలయంలో

# బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చి న్నా ౨ ం ౦ ౨ ల ౨ నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో శివంపేట గ్రామ మాజీ ఉ పసర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్, మరియు రాజిపేట సద్గుణ, నాగేష్, మరియు బొజ్జ గణపయ్య ఉత్సవ కమిటీ చిన్నారులు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### అకాల వర్షంతో పంట

# నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి

– మనూర్ మండలం ముక్తపూర్ గ్రామ శివారులో
నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం




**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 02( సాక్ష్యం న్యూస్ )** ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి చెళ్లల్లో నీళ్ళు నిలవడంతో పత్తి పంట పొలాలు పడైపోవడంతో రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టా పోయామని ఆవేదన వ్యక్తం చేశారు కావున ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సిపియం పార్టీ కోరుతుంది. సిపిఎం పార్టీ నారాయణఖేడ్ కార్యదర్శి రమేష్ గణపతి శ్రీనివాస్ రాము తదితరులు పాల్గొన్నారు

# పండ్ల తోటలలో పండు ఈగ నివారణ చర్యలు

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్.02 (సాక్ష్యం న్యూస్): జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, నెల్లికుదురు, ఇనుగుర్తి, దంతాలపల్లి, తొర్రూరు తదితర



మండలాల్లో సాగు లో ఉన్న పలు ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా జామ, తీగ జాతి కూరగాయలు, మామిడి తదితర పంటలలో పండు ఈగ ఆశించి, నష్టం చేస్తుందని, నివారణకు వేపనూనె కలిపి సిఫార్సు చేసిన రసాయన మందులు పిచికారి తో పాటు, పండు ఈగ ఎరలు, ఆకర్ష్ జెల్ లాంటి పద్ధతులు పాటించి సమర్ధవంతంగా నివారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సయ్య, సంతోష్, బిందు సేద్య జిల్లా కోఆర్డినేటింగ్ బాధ్యులు, అశోక్, గడ్డం.ప్రసాద్ బాబు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్ట ణంలో ఆర్.ఎస్. ప్లాజా ఉ






త్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మహా అన్నదాన దాతలు పొదిల . నాగరాజు-అన్నపూర్ణ రోటరీ నగర్ ఖమ్మం. షేక్ . మదర్-నజీమా అబ్బాయిపాలెం. అందించారు. సుమారు 2000 మంది తో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ కుమార్, సత్తిరెడ్డి, ఆర్.ఎస్.ప్లాజా గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా దారుణ హత్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (సాక్ష్యంన్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం





గ్రామ శివారులో గుర్తుతెలియనీ దండగులు మహిళను దారుణంగా హతమార్చి మృతదేహం రోడ్డు పక్కన పగిలిన గాజులు రక్తపు మరకలు. గుంటలో శవం పడేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# రైతులను పట్టించుకోని గత ప్రభుత్వం

## అచ్చన్నాయుడు తీవ్ర విమర్శలు

అమరావతి,సెప్టెంబర్ 1(సాక్ష్యం): రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు- రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలని అచ్చెన్నాయుడు అన్నారు. గతంలో ఏరోజుకూడ సమీక్షలుచేయలేదని, ఉల్లి రైతులను ఆదోకోలేదన్నారు. కానీ చంద్రబాబు రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**నదుల అనుసంధానంతో రవాణా సులభతరం**

**రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి**

**బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి**

**పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి**

**ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు**

విశాఖపట్నం,సెప్టెంబర్ 1(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉ ందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉ ందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని



మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల

అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు

పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15-20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు- చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు- నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ-, సెన్సార్స్‌ను వాడుకుంటు-న్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంత్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీ-లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉ త్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

అమరావతి,సెప్టెంబర్ 1(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలన సృష్టించిన సుగాలి ప్రీతి కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో సంచలనం సృష్టించిన పదోతరగతి విద్యార్థి సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ఆమె మృతదేహం కనిపించింది. వైకాపా హయాంలో ఈ కేసు సీబీఐకి ఇచ్చినా దర్యాప్తు ముందుకు సాగలేదు. ప్రీతి కుటు-ంబానికి న్యాయం చేస్తామని కూటమి నేతల హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలో ఈ కేసును మరోసారి సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీబీఐకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఐడి అధికారులతో మాట్లాడి కేసు దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా కూడా సుగాలి ప్రీతి కుటుంబాన్ని పరామర్శించేందుకు పవన్ కళ్యాణ్ కర్నూలు వెళ్ళిన సంగతి తెలిసిందే. పవన్ ఒత్తిడితో ఈ కేసుపై గత వైసీపీ ప్రభుత్వం ముందుకు కదిలింది. కానీ అప్పటికే సాక్ష్యాధారాలను లేకుండా చేశారని అధికారులు ఆరోపించారు.

# రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

**రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు**

**ఇ-క్రాప్ ద్వారా పంటల సాగు వివరాలు నమోదు**

**ఉల్లి నిల్వలను పూర్తిగా కొనుగోలు చేయాలి**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్1(సాక్ష్యం): రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉ ద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య



రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు- తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉ ందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు- ట్రాప్ లను ఏర్పాటు- చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు- చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరిపెడమున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న 6, 7వార్డులలో స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మున్సిపాలిటీ కేంద్రంలోని 6,7 వార్డులలో ఉన్నా స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకుడు బాణాల రాజన్న ప్రభుత్వం డిమాండ్ చేశారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ వార్డుల పరిధిలోని రోడ్లు పూర్తిగా బుదదమయం అయ్యా అని వివరించారు, వర్షాల వల్ల మిషన్ భగీరథ పైపులైను లీకై వాటర్లో బురద నీళ్లు కలవడం వల్ల వాటర్ కలుషితమై విష జ్వరాలు వస్తున్నాయని వివరించారు, రోడ్లు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు కరెక్టు లేపడం వల్ల కనీసం మా వార్డులకు వాటర్ కూడా సరిగా రావడం లేదు, గ్యాస్ బండి రావడం లేదు, వీధిలైట్లు కరెక్టుగా వెలగడం లేదు సైడ్ కాల్వలు పూర్తిగా లేవు అని వివరించారు, ఈ కాలనీవాసుల ప్రజలు మా దగ్గర కరెంట్ బిల్లులు కట్టించుకుంటున్నారు వాటర్ బిల్లు కట్టించుకుంటున్నారు ఇంటి పన్ను కట్టించుకుంటున్నారు కానీ మాకు సరైన వసతులు కల్పించడం లేదని వివరించారు,ప్రభుత్వ జిల్లా మున్సిపాలిటీ యంత్రాంగం దక్షణమే స్పందించి ఈ సమస్యలన్ని పరిష్కరించకపోతే మైనార్టీ కాలనీవాసుల సమస్యలు నెరవెర్చే వరకు నిరంతరం పలు దఫాలుగా ఉద్యమం చేస్తామని రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వా ఎల్లమ్మ, ఎస్.కె బాలే మియా, ఎస్ కే రియాజ్, సునీత, పద్మ వీరన్న శీను నాగరాజు చిరంజీవి ఎస్.కె మహరించి తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం దవాఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలి

## మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 2 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ సమీక్షా



సమావేశానికి మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. డాక్టర్ నాగేశ్వరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై సమీక్షా తీసుకోవడం జరిగింది. డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యో విదంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి బుధవారం, శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు



వాడేలా చూడాలన్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలనితెలియజేసారు. ఈ కార్యక్రమం లోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ స్వామి,సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉ పేంద్ర, సతీష్, సౌజన్య,అఖిల, తరణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ,సూపెర్వైసోర్ కృష్ణ,ఆచార్యులు,సుదర్శన్, లక్ష్మి,మాధవి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు..

# మహానేతకు ఘన నివాళులు



**వలిగొండ యాదాద్రి జిల్లా 2/09/2025 సాక్ష్యం** వలిగొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోశం సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, పేదల ఆవేదనలను అర్థం చేసుకుంటూ, రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, విద్యార్థులు, మహిళలు, కార్మికులు %-% సమాజంలోని ప్రతి వర్గం కోసం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయి.రైతు బంధు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల రూపంలో ఆయన ప్రారంభించిన సేవలు కోట్లాది ప్రజల జీవితాలను మలుపు తిప్పాయి. ప్రజల హృదయాల్లో విశ్వాసం, భరోసా కలిగించిన నాయకుడిగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజు, పాలకుర్ల వెంకటేశం, పబ్బు ఉపేందర్ గౌడ్, జంగారెడ్డి, కాసుల వెంకన్నా గౌడ్, చిలుముల సత్తిరెడ్డి ,కొండూరి భాస్కర్ ,సాయికుమార్ చేరుకు శివయ్యా, అతిపాముల రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

– ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలో నేడు అద్దంకి-కోదాడ హైవే విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తోకలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకూర్ రామకృష్ణ, సర్వేయర్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మ్యారేజ్ బ్యూరో నూతన కార్యవర్గ ఎన్నిక

– జిల్లా అధ్యక్షుడిగా వట్టికుటి గురవయ్య ఏకగ్రీవం



**కోదాడ,సెప్టెంబర్ 2:** తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఎదురుగా ఉన్న సీతారామ మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు, అధ్యక్షుడు డాక్టర్ నరాల రుక్మ రావు అన్నారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా వట్టికుటి గురవయ్య, ప్రధాన కార్యదర్శి గా మోత్కూరి రాఘవచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాయల సతీష్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్, మహిళ ఉపాధ్యక్షురాలుగా భారతి, అన్నపూర్ణ, కార్యదర్శిగా చలపతి, మహిళా కార్యదర్శిగా సైదమ్మ, సహాయ కార్యదర్శిగా రాణి, మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. స్టేట్ మ్యారేజ్ బ్యూరో సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం అన్ని వర్గాల మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ల తో సర్వసభ్య సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మ్యారేజ్ బ్యూరో ప్రధాన కార్యదర్శి షేక్ అండ్ రఫీ, కోశాధికారి లక్ష్మి శ్రీను, మహిళా కార్యదర్శి శెట్టి సంధ్యారాణి, జాయింట్ సెక్రటరీ షేక్ నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పలు క్రీడల్లో ప్రథమ స్థానాన్ని గెలుపొందారు. అండర్ -17 విభాగంలో ఖో-ఖో లో, వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానం, కబడ్డీలో రెండవ స్థానం గెలుపొందగా, అండర్ -14 విభాగం లో ఖో -ఖో లో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం గురుకుల ప్రిన్సిపాల్ ఐ. క్రిష్ణ నాయక్ విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని పీఈటి, పీడీలను ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు మరిన్ని క్రీడల్లో ప్రతిభ చూపి గురుకులానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వీధి కుక్కల నియంత్రణపై అవగాహన సదస్సు

– మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్



**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పురపాలక సంఘం వారు వీధి కుక్కలు నియంత్రణ పై మిర్యాలగూడ పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీధి కుక్కలు వెంబడించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వాటిని ఎలా ఎదుర్కోవాలో చెప్పడం జరిగింది వీధి కుక్కలు ఎక్కువగా తిరిగే ప్రదేశాలు ఏవైనా ఉంటే మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు రాబిస్ వ్యాధి మీద అవగాహన, రాబిస్ వ్యాక్సినేషన్ మీద అవగాహన, కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ వెటర్నరీ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, ఏడి శంకర్రావు, వెంకట్ రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ విజయ కుమారి, వెంకటరమణ , శ్వేత, రవి పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- యూరియా కొరత లేకుండా చూడాలి
- విష జ్వరాలను అరికట్టాలి
- సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా.. వినతిపత్రం అందజేత



**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోనే డీఏవో శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందానికి ప్రజలు అనేక సమస్యలను తీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలు లేక ప్రజల అల్లాడిపోతున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అరులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వర రావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు
- తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం
- ఎంఐఎం పార్టీకి బిఆర్ఎస్, కాంగ్రెస్ కవల పిల్లలు
- హరీష్ సంతోష్ రావులే అవినీతి చేశారని కవితే ఒప్పుకుంటుంది
- దోచిన సొమ్ము పంపకాలో తేడతో కుటుంబ కలహాలు
- కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయింది
- కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ఓట్ చోరీ జరగలేదు బిజెపి గెలిస్తే ఓట్ చోరీ జరిగింద







**చిట్యాల సెప్టెంబర్ 2(సాక్ష్యం)** సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో సెప్టెంబర్ రెండున తెలంగాణ విమోచన దినం సందర్భంగా శాసనమండలి సభ్యులు, తెలంగాణ విమోచన రాష్ట్ర కమిటీ చైర్మన్ చిన్నమైల్ అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అమరుల సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భారతదేశానికి 1947 లో స్వాతంత్రం వచ్చే తెలంగాణ%ని% మాత్రం రాలేదు తెలంగాణ హైదరాబాద్ సంస్థానంలో నైజాం ప్రభువు లొంగుబాటుతో 1948 సెప్టెంబర్ 17న రావడం జరిగింది. కానీ ఇప్పటికీ పక్క రాష్ట్రాలలో కొన్ని జిల్లాలలో సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుకుంటున్నారు కానీ తెలంగాణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. ఇప్పుడు తెలంగాణలో ప్రతి పాఠశాలలో సెప్టెంబర్ 17న జనగణమన గీతం ఆలాపన జరుగుతుంది అంటే అది కేవలం బిజెపి పార్టీ అలాగే విద్యాసాగర్ పోరాటం వల్లనే జరిగిందని అన్నారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినమును అధికారికంగా జరుపుతామని జరపలేదు అలాగే కాంగ్రెస్ కూడా అధికారంలోకి వచ్చాక విమోచన దినము అధికారికంగా జరపలేదు. బిజెపి అధికారంలోకి రాగానే కచ్చితంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం ను అధికారికంగా జరుపుతామని అన్నారు. ఈనెల 17న తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో జరగబోయే తెలంగాణ విమోచన దినం వేడుకలకు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరవుతున్నారు అని తెలిపారు. తెలంగాణలో రజాకారులపై తిరుగుబాటు చరిత్రను అంశమును పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు.ఎంఐఎం పార్టీకి బిఆర్ఎస్, కాంగ్రెస్ కవల పిల్లలు అని ఆ పార్టీ కోసమే తెలంగాణ విమోచన దినోత్సవం ను అధికారికంగా నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. కేవలం ఓట్ బ్యాంకు రాజకీయాలు మాత్రమే కాంగ్రెస్ బిఆర్ఎస్ చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది మేమే అని అంటున్నారు కానీ ఇచ్చే తెలంగాణ సరైన సమయంలో ఇచ్చి ఉంటే తెలంగాణలో ఇన్ని ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు విద్యార్థులు బలి అయ్యే వారు కారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్ ప్రవేశపెట్టినప్పుడు తెలంగాణ కోసం పోరాటం చేసిన అని చెప్పుకునే బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీలు ఆరోజు పార్లమెంటులో లేరు. కానీ బిజెపి పార్లమెంటులో పూర్తి మద్దతుతో తెలంగాణ బిల్ పాస్ అయిందని అన్నారు. రజాకార్ల చేతుల్లో ఎంతోమంది అమాయకులు బలయ్యారు ముఖ్యంగా గుండ్రంపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటానికి కాసిం రాజ్వి ఎదురు తిరిగిన సందర్భంలో ఎంతో మంది అమాయకులను ప్రాణాలతో బావిలో వేసి చంపారు. అలాంటి నిజాం పాలనను కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు మెచ్చుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అని ఎంఐఎం అసదుద్దీన్ కోసం 10 శాతం ముస్లింలను కలిపి బీసీల మీద ప్రేమ వలకబోస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బి ఆర్ ఎస్ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలు అవినీతిలో కురుకుపోయాయని అన్నారు. రాహుల్ గాంధీ ఓటు దొంగిలించారని అంటున్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది మరి ఇక్కడ ఓటు ఎవరు దొంగిలించారు మీరు గెలిస్తే ఈవీఎంలు బాగున్నట్టా బిజెపి గెలిస్తే ఈవీఎంలు బాగా లేనట్లా అని అన్నారు. ఇప్పటికైనా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత ఈరోజు హరీష్ రావు కేటీఆర్ సంతోష్ రావులు అవినీతి చేశారని ఆమె ఒప్పుకుంటుంది వాళ్లకు దోచుకున్న సొమ్ములో పంపకాలలో తేడా వచ్చి వాళ్లలో వాళ్ళే కుమ్ములాటలు పడుతున్నారని అన్నారు. తదన అనంతరము ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారుల కుటుంబాలను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఉ పాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శులు మాదగోని శ్రీనివాస్ గౌడ్,ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పాదూరి కరుణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పిల్లి రామరాజు యాదవ్ కంకణాల నివేదిత,జిల్లా ఉపాధ్యక్షులు మైలా నరసింహ,ఎస్సీ మోర్చా నాయకుడు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు పీక వెంకన్న,చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు గుండాల నరేష్,బూత్ అధ్యక్షులు సోమగాని నరసింహ,రాచకొండ నరేష్,మైలా పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

– బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం 250 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం

– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ సెప్టెంబర్ 2 :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి చిలుకూరు మండలం, సీతారామపురం వద్ద 167 జాతీయ రహదారి నుండి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాల వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిలుకూరు మండలం చరిత్రలో నిలిచే విధంగా 250 కోట్ల రూపాయలతో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించడం జరుగుతుందని, గతంలో పాఠశాల నిర్మాణానికి ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని ,కానీ రోడ్డు వసతి సరిగ్గా లేకపోవడంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయని గమనించి వెంటనే జాతీయ రహదారి 167 నుండి,యంగ్ ఇండియా పాఠశాల వరకు రోడ్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించేందుకు జవహర్ నవోదయ పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో గతంలో చల్లకుర్తి లో ఒక పాఠశాల మంజూరు అయిందని, ఇప్పుడు కోదాడలో కె.ఆర్. ఆర్ డిగ్రీ కాలేజీ వద్ద జవహర్ నవోదయ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని,ఈ విషయమై ఇటీవలే కోదాడ ఎమ్మెల్యే తో రివ్యూ చేయడం జరిగిందని అన్నారు.హుజూర్ నగర్ పట్టణం లో శిథిలావస్థలో ఉన్న జూనియర్, డిగ్రీ కాలేజీ కు 7.5 కోట్ల రూపాయలు జూనియర్ కాలేజీ నూతన భవనం,4.5 కోట్ల రూపాయలతో డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం చేయటం జరుగుతుందని, చింతలపాలెం లో కేజీబీవీ 4 కోట్ల రూపాయలతో నూతన భవనం నిర్మించడం జరిగిందని, కోదాడ హుజూర్నగర్ లో రెండు ఐటిఐ కళాశాలలు,హుజూర్నగర్ లో ఏటీసీ సెంటర్ అదేవిధంగా వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు మునగాల మండలంలో న్యాక్ సెంటర్ 10 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని ఇలా కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గాలను విద్యా రంగంలో ముందంజలో ఉ ంచేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , జిల్లా ఎస్పీ కే. నరసింహ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్డీఓ సూర్యనారాయణ,ఆర్ %ం% బి ఈ ఈ సీతారామయ్య,డి ఈ పవన్,తహసీల్దార్ ధ్రువ కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### చింతపల్లి రోడ్ చౌరస్తా వద్ద
# ప్రమాదకరంగా రోడ్ సైడ్ వ్యాపారం

- ఒకపక్క రాంగురూటులో వచ్చే ఇసుక ట్రాక్టర్లు
- మరోపక్క వైన్స్ షాప్ ముందు టూ వీలర్ పార్కింగ్లు




**మిర్యాలగూడ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడా పట్టణ పరిధిలోని చింతపల్లి కి వెళ్లే హైవే చౌరస్తా దగ్గర ప్రభుత్వ భూమి లో పర్మనెంట్ సెటప్ వేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు వారిపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకున్నప్పటికీ వ్యాపారులకు రాని మార్పు ట్రాన్స్ఫారం పక్కనే పర్మినెంట్ సెటప్లు చేసుకుని ప్రమాదకరమైన ప్రదేశంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న పలుసార్లు హైవే మీద వచ్చే వాహనాలు ఆ ప్రదేశంలో దూసుకుపోయి ప్రమాదం జరిగిన సంఘటన లు ఎన్నో ఉన్నాయి అయినా ఏదేచ్ఛగా ప్రభుత్వ భూమిలో మట్టి పొఇంచుకొని లెవెల్ చేసుకొని కర్రలు బాదుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు ఆదివారం వస్తేచాలు హైవే రోడ్ పక్కన బండ్లు నిలుపుతున్నారు రాంగ్ రూట్లో సాండ్ బజార్ నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్లు రోడ్డు అవతల ప్రమాదకరంగా వైన్స్ షాప్ ముందల బండ్ల పార్కింగ్లు హైవే పై అతివేగంగా వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా మారాయి ఇట్టి వ్యాపారాలను తొలగించి ఇట్టి ప్రమాదకరమైన ప్రదేశాలలో వ్యాపారాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- బెల్లి సైదులు యువజన నాయకుడు



**చిట్యాల సెప్టెంబర్ 02(సాక్ష్యం)** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యువజన నాయకుడు బెల్లి సైదులు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ ఆధ్వర్యంలో గణేశుడు విగ్రహం వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాల క తీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణము జరుపుకోవాలని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరము కమిటీ నిర్వాహకులు వచ్చిన ముఖ్య అతిథులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్రా మోహన్ రెడ్డి, బుర్రి రవీందర్ రెడ్డి,నర శ్రీకాంత్ రెడ్డి,మేడి రాజు, మేడి హరికృష్ణ, మేడి శ్రీను, జాల ప్రకాష్, బెల్లపు హరిబాబు, సిరిపంగి నరేష్, మరియు కమిటీ సభ్యులు అంజన్న పెల్లి శివసాయి, ఫర్ దిన్ మేడి యాదగిరి, ముఖేష్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు

# క్రైస్తవుల సమస్యలకు సత్వరం కృషి

- యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య






**కోదాడ సెప్టెంబర్ 2 (సాక్ష్యం )** సూర్యాపేట జిల్లా పాస్టర్స్ సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లాలోని క్రైస్తవుల పలు సమస్యలపై ఆయన మాట్లాడి సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గం ప్రెసిడెంట్ వి ఏసయ్య మాట్లాడుతూ కోదాడ పట్టణ ప్రధాన సమస్యలు సమాధుల స్థలం, మరియు క్రిస్టియన్ కమిటీ హాల్ విషయాలు వారితో చర్చించి వారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పనిసరిగా సమాధుల స్థల విషయమై తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య ఉపాధ్యక్షులు డేవిడ్ రాజారావు సెక్రటరీ ఈ రాజేష్ కోదాడ టౌన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ నడిగూడెం ప్రెసిడెంట్ ఏసురత్నం అనంతగిరి ప్రెసిడెంట్ డానియల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా షైక్
# మస్తాన్ పుట్టినరోజు వేడుక

- ముఖ్యఅతిథిగా నూకల వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షైక్ మస్తాన్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరియు ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ పాల్గొని షైక్ మస్తాన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి అనంతరం కేక్ చేయించి వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు ఏ సందర్భంలోనైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండ దండలుగా ఉంటామన్నారు ఇట్టి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ల శ్రీను కొత్త ఆంజనేయులు అంజి లక్ష్మారెడ్డి దోమలపల్లి సైదులు శ్రీదేవి శశికళ బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### మంత్రి ఉత్తమ్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్నేని



**కోదాడ సెప్టెంబర్ 2 (సాక్ష్యం)** మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు . కోదాడలో వివిధ అభివృద్ధి పనులకు విచ్చేసిన మంత్రికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. గడిచిన కొన్ని నెలల్లోనే కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో కోట్ల రూపాయల నిధులు కేటాయించినందుకు మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

### రామలక్ష్మీపురంలో
# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి




**కోదాడ సెప్టెంబర్2 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. యర్రవరం సొసైటీ వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, వి నర్సిమూర్తి, సాగర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, నర్సిరెడ్డి, సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, వీరనాగిరెడ్డి పాల్గొన్నారు.

### నిమజ్జన ఘాట్‌ల వద్ద
# గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నాం

- చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్
- ఊరేగింపుల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతాం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 02( సాక్ష్యం )** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణలో స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని సందర్శించారు. రోడ్డుపై కలియ తిరుగుతూ.. పట్టణ కేంద్రంలోని వినాయక మండపాలను పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఊరేగింపుల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే నిమజ్జన ఘాట్‌ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. గాట్స్ వద్ద క్రేన్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు . మండప నిర్వాహకులు దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ జరుపుకోవాలని వారు సూచించారు. వారితో ఎస్ఐ యాదగిరి, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం

- చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్
- గణేష్ ఉత్సవాల సందర్భంగా నేతాజీ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ




**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 (సాక్ష్యం)** అన్నదానంలో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు.హామంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడ పల్లి రోడ్డు లో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉ ఒదన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉ ఒదన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు మాజీ చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్లు సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్, గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, చౌటుప్పల్ పుర ప్రముఖులు, నేతాజీ యూత్ నిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణపయ్య నీకు లేదయ్య నిమజ్జనాల సౌకర్యం

- నిమజ్జనం ఏర్పాటులో మున్సిపల్ అధికారులు పూర్తి వైఫల్యం
- ఏడవ రోజైనా నిమర్జనానికి కేటాయించని స్థలం
- లైటింగ్, బారికేడ్, మంచినీటి సౌకర్యం కరువు



**కోదాడ సెప్టెంబర్ 2:** గత ఏడాది వినాయకుని నిమర్జనానికి మూడవ రోజు నుండే పూర్తిస్థాయిలో కోదాడ పెద్ద చెరువులో సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కానీ ఈ సంవత్సరం వినాయకుని ఏర్పాటుచేసి ఏడు రోజులు పూర్తయినప్పటికీ వినాయకుని నిమర్జనానికి కనీస సౌకర్యాల ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని గణేష్ కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం కోదాడ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. 3,5వ రోజు నుంచి వినాయకుని విగ్రహాలను నిమర్జనం చేయుటకు చెరువులకు క్యూ కట్టాయి. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్షేత్రస్థాయిలో నిమర్జనానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కానీ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయకపోకపోవడంలో మున్సిపల్ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం అవుతుంది. కోదాడ మున్సిపల్ అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల చెరువు చుట్టూ బారికేడ్, లైటింగ్, మంచి నీటి కనీస సౌకర్యం ఏర్పాటు చేయలేదని గణేష్ ఉత్సవ కమిటీ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తత్వరితగా నిమర్జనానికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు..

### మహానేత వైఎస్ఆర్‌కి
# ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి ఘన నివాళులు




**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 02 (సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా మిర్యాల పట్టణంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లోని వైయస్ ర్ విగ్రహం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారని అన్నారు.వారి పరిపాలన ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయం అని అన్నారు.వారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని.వారి లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారు అని వారి సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# టీ20లకు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ఆస్ట్రేలియా వచ్చే ఏడాది టెస్ట్ క్రికెట్ లో బిజీ షెడ్యూల్ ను కలిగి ఉంది. ఇందులో బంగ్లాదేశ్ తో టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, న్యూజిలాండ్ తో 4 మ్యాచ్ ల సిరీస్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జనవరి 2027 లో భారత్ లో 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది, ఇది %×జజ% ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పరంగా చాలా కీలకం. తరువాత, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలలో %ాణ×% ప్రపంచ కప్ 2027 నిర్వహిస్తున్నారు. ఇందులో ఆస్ట్రేలియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతుంది. టెస్ట్, వన్డేలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్టార్క్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "భారత క్రికెట్ జట్టుతో టెస్ట్ సిరీస్, యాషెస్, తరువాత 2027 %ాణ×% ప్రపంచ కప్. ఈ టోర్నమెంట్లలో నన్ను నేను ఫిట్ గా ఉంచుకోవడానికి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ఇది సరైన నిర్ణయం అని నేను భావిస్తున్నాను. 2026 లో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం కొత్త బౌలింగ్ విభాగం సిద్ధం కావడానికి తగినంత సమయం ఇస్తుందని' పేర్కొన్నాడు. కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ టెస్ట్ టూర్, యాషెస్ సిరీస్, 2027 %ాణ×% ప్రపంచ కప్ లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ తెలిపాడు. అతను జూన్, 2024 లో భారత్ తో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ టెస్ట్ క్రికెట్ నా మొదటి ప్రాధాన్యత. నేను ఆస్ట్రేలియా తరపున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్ లో ప్రతి నిమిషాన్ని ఆనందించాను. 2021 ప్రపంచ కప్ లో ఆసీస్ టైటిల్ గెలిచింది. మా జట్టు అద్భుతంగా ఉంది. ఆ సమయాన్ని మేం ఆస్వాదించాం. చాలా సరదాగా గడిపాం" అని తెలిపాడు.

# చెలరేగిన టీమిండియా చిచ్చర పిడుగు సంజు శాంసన్

కేరళ క్రికెట్ లీగ్‌లో సంజు శాంసన్ ప్రతిభ కొనసాగుతోంది. కొచ్చి బ్లూ టైగర్స్ తరపున ఆడుతున్న శాంసన్ మొదటి మ్యాచ్‌లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత, సంజు దూకుడుగా ఆడడం ప్రారంభించాడు. 2025 ఆసియా కప్ జట్టులో ఎంపికైన తర్వాత కీలకమైన సమయంలో అతను శుభ్‌మాన్ గిల్‌తో కలిసి ఓపెనింగ్ స్థానం కోసం పోటీని ఎదుర్కొంటున్నాడు. కొల్లాం సెయిలర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన సంజు శాంసన్ కేవలం 51 బంతుల్లో 7 సిక్సర్లు, 14 ఫోర్లతో 121 పరుగులు చేశాడు. ఆ తర్వాత, త్రిస్సూర్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 46 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 89 పరుగులు చేశాడు. తిరువనంతపురం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన ప్రదర్శించిన సంజు శాంసన్ 37 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 62 పరుగులు చేశాడు. అలెప్పీ రిప్పల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ బ్యాట్‌తో 9 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 41 బంతుల్లోనే 83 పరుగులు చేశాడు. అంటే సంజు శాంసన్ గత నాలుగు ఇన్నింగ్స్‌లలో 50ం స్కోర్లు సాధించాడు. అలాగే, ఈసారి తన బ్యాట్‌తో 30 సిక్సర్లు, 24 ఫోర్లు కొట్టాడు. ఆ ద్వారా అతను 5 ఇన్నింగ్స్‌లలో మొత్తం 368 పరుగులు చేశాడు. ఈ ఊపుతో, ఆసియా కప్‌కు సిద్ధమవుతున్న సంజు శాంసన్ %ఖాాజు% పిచ్‌పై కూడా తుఫాన్ బ్యాటింగ్‌ను ఆశించవచ్చు.





# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్‌లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ



టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్‌లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్ ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లను అధిగమించాడు. 126 మ్యాచ్‌ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అదుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. సెదికుల్లా ఆతల్ (54 పరుగులు), ఇబ్రహీం జర్దాన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. అజ్మతుల్లా (20), కరిమ్ జనద్ (23) నాటౌట్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 189 ఛేదనలో దిగిన యూఏఈ, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 150 పరుగులకు పరిమితం అయ్యింది. దీంతో 38 పరుగుల తేడాతో అఫ్గాన్ మ్యాచ్‌లో విజయం సాధించింది.

# గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. ఆసియా కప్‌లో విజేతగా నిలిస్తే ఎలాంటి మార్పులు లేకుండా ఆ జట్టునే టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధం చేయనున్నారు. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి నిష్క్రమిస్తున్నారు. ముందుగా రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోగా.. రోహిత్, కోహ్లీ వారం వ్యవధిలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.




# రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం

ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై–సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు.టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే.ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %ు%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు.ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..

సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో అఫ్గానిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.



## ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం

**టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు టాలీవుడ్ టాప్ హీరో జూనియర్ ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆయన స్వయంగా చెప్పకున్నా.. పరోక్షంగా వెల్లడించాడు. తన సతీమణి దేవిషా శెట్టితో కలిసి జూనియర్ ఎన్టీఆర్‌ను సూర్యకుమార్ యాదవ్ కలిసాడు. ఎన్టీఆర్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. అంతేకాకుండా ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం బాగుందని కూడా సూర్యకుమార్ యాదవ్ ప్రశంసించాడు. రెండేళ్ల క్రితం(2023) న్యూజిలాండ్‌తో 3 వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు వచ్చిన సూర్యకుమార్ యాదవ్.. సహచర ఆటగాళ్లతో పాటు ఎన్టీఆర్‌ను కలిసాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. తన సతీమణితో కలిసి ఎన్టీఆర్‌తో దిగిన ఫొటోను సూర్య ఇన్‌స్టాలో పంచుకున్నాడు.

# టీమ్ఇండియా స్పాన్సర్ బిడ్డింగ్ రూల్స్

బీసీసీఐ జెర్సీ స్పాన్సర్‌గా ఫాంటసీ గేమింగ్ డ్రీమ్ 11 ఇటీవల తప్పుకోవడంతో, ప్రస్తుతం కొత్త స్పాన్సర్‌ను వెతుక్కునే పనిలో పడింది. ఈ నేపథ్యంలో నేమంగళవారం స్పాన్సర్ షిప్ కోసం బిడ్డింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. అలాగే ఇందుకోసం కొన్ని మార్గదర్శకాలను జారీ చేస్తూ, ఆసక్తి ఉన్న కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన చేసింది. పైన పేర్కొన్న నిబంధనలు, షరతులకు ఆయా కంపెనీలు లోబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. అలాగే కంపెనీలు తమ దరఖాస్తులను సమర్పించడానికి సెప్టెంబర్ 16 వరకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది కాగా, 2023లో డ్రీమ్ 11 టీమ్ఇటండియా జెర్సీ స్పాన్సర్‌గా హక్కులు దక్కించుకుంది. దాదాపు రూ.350 కోట్ల ఒప్పందంతో 2026 మార్చి వరకు స్పాన్సర్‌గా కొనసాగేందుకు అగ్రిమెంట్ కుదిరింది. కానీ, రీసెంట్‌గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. అయితే లీగల్ కారణాల వల్లే తప్పుకున్నందున బీసీసీఐ కూడా డ్రీమ్ 11కు ఎలాంటి జరిమానా విధించలేదని తెలిసింది.ఇక తాజాగా డ్రీమ్ 11 తప్పుకోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు పెద్ద పెద్ద కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్‌టెక్ సంస్థలు తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ రేసులోకి వచ్చే అవకాశం ఉంది. వీటితోపాటు అదానీ గ్రూప్‌లు కూడా బిడ్డింగ్‌లో పాల్గొనే ఛాన్స్ ఉంది. అలాగే అదానీ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్‌ల్లో పెట్టుబడులు పెట్టాయి. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా తమ బ్రాండ్ పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.అయితే ఈ బిడ్డింగ్ ప్రాసెస్ జరగానికి కాస్త టైమ్ పడుతుంది. దీంతో 2025 ఆసియ్ కప్‌లో టీమ్ఇండియా స్పాన్సర్‌షిప్ లేకుండానే బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టోర్నీ కోసమే తాత్కాలిక స్పాన్సర్ వచ్చే అవకాశం లేకపోలేదు.



# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు డబుల్ బొనాంజా

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'ఓజీ' నుండి పోస్టర్, గ్లింప్స్ విడుదల
## పవర్ స్టార్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్న పోస్టర్, గ్లింప్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, 'ఓజీ' చిత్ర బృందం అభిమానులకు డబుల్ బొనాంజా ఇచ్చింది. అద్భుతమైన కొత్త పోస్టర్ తో పాటు, "HBD OG – LOVE OMI" పేరుతో ఓ సంచలనాత్మక గ్లింప్స్ ను విడుదల చేసింది. వింటేజ్ లుక్ లో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్ గా కనిపిస్తున్న పోస్టర్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఈ పోస్టర్ రాకతో సామాజిక మాధ్యమాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ను ఈ తరహా లుక్ లో చూసి చాలా కాలం అయిందని అభిమానులు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ను ఇంత శక్తివంతమైన, ఆకర్షణీయమైన శైలిలో చూపించినందుకు అభిమానులు, సినీ ప్రేమికులు.. దర్శకుడు సుజీత్ మరియు డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఓజీ' అనే టైటిల్ కి తగ్గట్టుగానే పోస్టర్ కూడా ఎంతో శక్తివంతంగా ఉంది.



పవన్ కళ్యాణ్ అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్ర బృందం "HBD OG – LOVE OMI" అనే గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మొదటి నుండి 'ఓజీ'పై అంచనాలు భారీగానే ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌ను గంభీరమైన అవతారంలో చూపించిన హంగ్రీ చీతా గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు "HBD OG – LOVE OMI" గ్లింప్స్ సినిమా యొక్క మరో విస్ఫోటన కోణాన్ని వెల్లడిస్తుంది. తాజా గ్లింప్స్ లో ఇమ్రాన్ హష్మీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పవన్ కళ్యాణ్ ని ఢీ కొట్టే బలమైన పాత్రలో ఆయన కనువిందు చేయనున్నారు.

'ఓజీ' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, గ్లింప్స్, పాటలు కట్టిపడేశాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా 'ఓజీ' కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. పవన్ కళ్యాణ్ లుక్, అద్భుతమైన విజువల్స్, సంగీతం, సంభాషణలు ఇలా ప్రతి అంశం సినిమాపై అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేస్తున్నాయి.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు.

ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రాలలో 'ఓజీ' ముందు వరుసలో ఉంటుంది అనడంలో సందేహం లేదు. సెప్టెంబర్ 25, 2025న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

తారాగణం: పవన్ కళ్యాణ్, ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి
దర్శకత్వం: సుజీత్
సంగీతం: తమన్ ఎస్
ఛాయాగ్రహణం: రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస
కూర్పు: నవీన్ నూలి
నిర్మాణ సంస్థ: డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్
నిర్మాతలు: డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

# 'జటాధర'లో శిల్పా శిరోద్కర్ అవార్డ్ విన్నింగ్ పర్ఫామెన్స్‌పై నిర్మాత ప్రేరణ అరోరా కాన్ఫిడెన్స్

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలో 'జటాధర' చిత్రానికి సంబంధించిన బజ్ ఎలా ఉందో అందరికీ తెలిసిందే. సుధీర్ బాబు చాలా కొత్తగా కనిపించబోతోన్న ఈ మూవీని ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకం నిర్మిస్తోంది. ఈ సినిమాను వెంకట్ కళ్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు వదిలిన పోస్టర్లు, గ్లింప్స్ మూవీపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి శిల్పా శిరోద్కర్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు.

'ఖుదా గవా', 'మృత్యుదండ్' వంటి చిత్రాలలో అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న శిల్పా శిరోద్కర్ 'జటాధర' చిత్రంలోని పర్ఫామెన్స్‌తో అవార్డులన్నీ గెలిచేస్తారని ప్రేరణ అరోరా అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. ''జటాధర'లోని శోభ అనే పాత్రలో నటించిన శిల్పా శిరోద్కర్‌కు అన్ని అవార్డులు వస్తాయని ఎంతో నమ్మకంగా చెబుతున్నాను. శోభ ఒక శక్తివంతమైన, సంక్లిష్టమైన పాత్ర. ఈ పాత్రకు ఆమె తన నటనతో ఎంతో ఇంటెన్స్‌ను తీసుకు వచ్చి న్యాయం చేశారు. ఆమె ప్రేక్షకులకు పూర్తిగా ఆశ్చర్యపరుస్తుంది' అని అన్నారు.





'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా అందరినీ ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నారు. సస్పెన్స్, యాక్షన్, మిస్టరీల ప్రత్యేకమైన కథతో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. 'జటాధర'లో శిల్పా శిరోద్కర్, సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, ఇందిరా కృష్ణ, రవి ప్రకాష్, దివ్య ఖోస్లా, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్, రోహిత్ పాఠక్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు.

ఇప్పటికే శోభ పాత్రలో నటి శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. 'జటాధర' ప్రేక్షకులకు ఓ విజువల్ వండర్, సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా రూపొందిస్తున్నారు.

# సెప్టెంబర్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానున్న విష్ణు మంచు రీసెంట్ డివైన్ బ్లాక్ బస్టర్ 'కన్నప్ప'

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద డివైన్ బ్లాక్ బస్టర్‌గా 'కన్నప్ప' నిలిచింది. థియేటర్లలో దూసుకుపోయిన ఈ 'కన్నప్ప' చిత్రం ప్రస్తుతం ఓటీటీలోకి రాబోతోంది. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చారిత్రక చిత్రం ఇక సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.
'కన్నప్ప' చిత్రం విష్ణు మంచు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. తిన్నడు పాత్రలో ఓ గిరిజన యోధుడిగా ఆయన పోషించిన పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది.



అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మించగా.. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ అద్భుతంగా తెరకెక్కించారు. న్యూజిలాండ్‌లోని అందమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలిచింది. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, మోహన్‌లాల్, అర్పిత్ రాంకా, ప్రీతి ముకుందన్ వంటి తారాగణం కీలక పాత్రల్లో నటించారు.

ఇక ప్రభాస్, అక్షయ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించడం వల్ల ఈ చిత్రం మరింత ఆకర్షణీయంగా మారింది. వీరి స్పెషల్ అప్పియరెన్స్ సినిమాను అందరి దగ్గరకు తీసుకు వెళ్లింది. కాజల్ అగర్వాల్, మధుబాలా ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు.

విష్ణు మంచు కుమారుడు అవ్రామ్ మంచు నటుడిగా అరంగేట్రం చేయడం, అతని కుమార్తెలు అరియానా, వివియానా ఓ పాటలో నటించడంతో మరింత స్పెషల్‌గా మారింది. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందరి హృదయాల్ని తాకింది. 'శివా శివా శంకరా' అనే పాట దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచింది.

'కన్నప్ప' చిత్రం తిన్నడు అనే గిరిజన యోధుడి ఆకర్షణీయమైన కథను చూపిస్తుంది. ఇది విశ్వాసం, పరివర్తన, అంతర్గత బలానికి సంబంధించిన కాలాతీత కథగా ప్రతిధ్వనిస్తుంది. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో రానుంది. ఈ డివైన్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందరూ చూసి ఆస్వాధించండి.

# ఘాటి అనుష్క గారి కెరీర్ లో మరో ఐకానిక్ మూవీ అవుతుంది

## లార్జెస్ట్ కాన్వాస్ తో వస్తున్న ఘాటిలో ఆడియన్స్ ఒక కొత్త ప్రపంచాన్ని చూస్తారు: డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి

క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. UV క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపధ్యంలో డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఘాటి లాంటి అడ్వెంచర్స్ స్క్రిప్ట్ రాయడానికి మోటివేషన్ ఏమిటి?**

–నా ప్రతి సినిమా ఒక అడ్వెంచర్ లాంటిదే. ఘాటి విషయానికొస్తే డాక్టర్ చింతకింద శ్రీనివాసరావు గొప్ప రచయిత. ఆయన రచనలు అద్భుతంగా ఉంటాయి. మా కంపెనీలో 'అరేబియన్ కడలి' వెబ్ సిరీస్ కి కథ మాటలు రాశారు. వేరే కథల గురించి చర్చించుకున్నప్పుడు ఘాటి ఆలోచన చెప్పారు.

–ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లో శిలావతి గాంజా రకం పెరుగుతుంది. దానికోసం ఒక వ్యవస్థ పని చేస్తుంటుంది. వాటిని మోయడానికి కొంతమంది కూలీలు ఉంటారు. వారిని ఘాటీలని పిలుస్తారు. వాళ్ళ నేపథ్యం గురించి చెప్పినప్పుడు చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. 30 పేజీల కథగా రాశారు. చాలా నచ్చింది. దాన్ని డెవలప్ చేయడం మొదలు పెట్టాను. లొకేషన్ కోసం తూర్పు కనుమలకు వెళ్లాను. అదంతా ఒక కొత్త ప్రపంచం. జీవన శైలి అంతా కొత్తగా ఉంది. ఒక కొత్త ప్రపంచం, కల్చర్ ని చూపించే ఆస్కారం వుండటంతో ఘాటీ మొదలుపెట్టాం.

**ఈ కథ నాయికి ప్రధానంగానే పుట్టిందా?**

–నాయికి ప్రధానంగానే గానే పుట్టింది. వేదం తర్వాత స్వీటీ గారితో మరో సినిమా చేయాలని ఆలోచన ఎప్పటినుంచో ఉండేది. సరోజ చాలా గొప్ప పాత్ర. ఆ పాత్రని కొనసాగించాలని ఆలోచన కూడా జరిగింది. అయితే ఆర్గానిక్ గా ఉండే ఒక కథ కోసం ఎదురుచూస్తున్నప్పుడు ఘాటి వచ్చింది. ఇందులో శీలావతి క్యారెక్టర్ అనుష్క గారి గ్రేస్, యాటిట్యూడ్, సూపర్ స్టార్ డమ్ కి పర్ఫెక్ట్ యాప్ట్.

**శీలావతి క్యారెక్టర్ ఫిక్షనలా?**

అవును. ఘాటి కథ పూర్తిగా ఫిక్షనల్. గంజాయి అనేది ఒక సోషల్ ఇష్యూ. ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే అవన్నీ దాటి గంజాయి అనేది సమాజంలోకి వస్తుంది. సర్వైవల్ కోసం చేసినా పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఐడెంటిటీ, సర్వైవల్ థీమ్స్ తో వస్తున్న సినిమా ఇది.

–సామాజిక సమస్యల మీద ప్రభుత్వాలే కాకుండా పౌరులందరూ పోరాడాలి. ఈ సినిమా కమర్షియల్ యాక్షన్ తో స్వీటీ గారి కోసం చేసిన ఒక బిగ్ స్కేల్ మూవీ. మనందరం ఎదుర్కొంటున్న ఒక సమస్య నిర్మూలనకి ఊతమిస్తుంది కానీ గ్లోరీఫై చేసేలా ఉండదు.

–ఇది చాలా కాంప్లెక్స్ స్టోరీ. చాలా తీవ్రమైన భావోద్వేగాలు ఉంటాయి. ఈ కథని చాలా అందంగా, సినిమాటిక్ గా అన్ని జాగ్రత్తలు తీసుకుని చెప్పడం జరిగింది.

**ఈ కథని యాక్షన్ జానర్ లో చెప్పడానికి కారణం?**

–ఘాటి కథని యాక్షన్ తో చెబితేనే ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితులు అలాంటివి. చాలా తీవ్రమైన పాత్రలు, చాలా తీవ్రమైన భావోద్వేగాలతో ఉంటాయి. యాక్షన్ సీక్వెన్స్ లో ఆ ఎమోషన్ కనిపిస్తుంది. ఎమోషన్స్, పెర్ఫార్మెన్స్, లొకేషన్స్ పరంగా లార్జెస్ట్ కాన్వాస్ ఉన్న సినిమా ఇది.

**విక్రమ్ ప్రభు గారిని తీసుకోవడానికి కారణం?**

దేశిరాజు క్యారెక్టర్ ని రాస్తున్నప్పుడే విక్రమ్ ప్రభు గారిని ఊహించుకున్నాను. ఆయన ఫిల్మోగ్రఫీ అంతా చూశాను. ఈ క్యారెక్టర్ కి ఆయన పర్ఫెక్ట్ . దేశి రాజు చాలా స్వచ్ఛమైన క్యారెక్టర్. ఒక సమూహానికి నాయకుడు లాంటి పాత్ర. అద్భుతంగా నటించారు.

**చైతన్యరావుని విలన్ పాత్రలోకి తీసుకోవడానికి కారణం?**

–ఇందులో కుందుల నాయుడు అనే క్యారెక్టర్ ఉంది. తను చేసిన 30 వెడ్స్ 20 వెబ్ సిరీస్ చూశాను. అలాంటి క్యారెక్టర్ ఒక విలన్ రోల్ చేస్తే కొత్తగా వుంటుంది. ఆయనకి కథ చెప్పున్నప్పుడే ఆ క్యారెక్టర్ లో బిహేవ్ చేయడం మొదలుపెట్టారు. నేను కోరుకుంటున్నా క్యారెక్టర్ స్పార్క్ ఆయనలో కనిపించింది. ట్రైలర్ లో మీరు చూసింది జస్ట్ ఓ రెండు మెతుకులు మాత్రమే. పూర్తి విందు భోజనం సినిమాలో ఉంటుంది.

–అలాగే కాష్టాలు నాయుడు క్యారెక్టర్ లో రవీంద్ర విజయ్ కూడా అద్భుతంగా నటించారు. ఆ పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో రాజసుందరం మాస్టర్ కూడా ఒక క్యారెక్టర్ చేశారు. అది చాలా సర్ప్రైజింగ్ గా ఉంటుంది

**డిఓపి, మ్యూజిక్ గురించి?**

–డీవోపీగా మనోజ్ ని తీసుకోవడం జరిగింది. తూర్పు కనుమల్లోకి వెళ్లి చూసిన తర్వాత ఒక అద్భుతమైన ప్రకృతి సౌందర్యం కనిపించింది. ఆ బ్యూటీని క్యాప్చర్ చేయడం కీలకం. ఆ పర్వత శ్రేణుల మధ్య కథ చెప్తున్నాను కాబట్టి ఆ ఆత్మని స్క్రీన్ పైకి తీసుకురావాలి. ఆయన అద్భుతంగా ఆ పర్వత శ్రేణి ప్రకృతి సౌందర్యాన్ని క్యాప్చర్ చేశారు.

–మ్యూజిక్ డైరెక్టర్ సాగర్ నాకు కీరవాణి గారి దగ్గర పరిచయం. నేను చేసిన చాలా యాడ్స్ కి మ్యూజిక్ చేశారు. ఆయన ప్రతిభ నాకు తెలుసు. ఈ సినిమాకి ఒక కొత్త ఫ్యూజన్ మ్యూజిక్ కావాలి. ఆ కొండలకి నిజంగా ఒక మ్యూజికల్ లాంగ్వేజ్ ఉంటే దాన్ని క్యాప్చర్ చేయగలగాలి. సాగర్ అప్రోచ్ చాలా ఇన్నోవేటివ్ గా ఉంటుంది. ఆడియన్స్ చాలా కొత్త రకమైన సౌండ్ ని ఎక్స్పీరియన్స్ చేస్తారు.

**ఈస్టర్న్ ఘాట్స్ లో షూట్ చేయడం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**

–ఈస్టర్న్ ఘాట్స్ చాలా పొందికగా అందంగా



ఉంటాయి. అందులో పిక్ ప్లేస్ కి వెళ్ళాము.
చాలా ఎక్స్ట్రార్డినరీ లొకేషన్స్ చూడబోతున్నారు. ఫస్ట్ టైం అక్కడ షూట్ చేయడం జరిగింది.
ఒక కొండమీదకి వెళ్లి ఇంకో కొండని షూట్ చేశాం. ఈ విషయంలో అనుష్క గారికి, విక్రమ్ ప్రభు గారికి థాంక్స్ చెప్పాలి. చాలా సపోర్ట్ చేశారు. సూర్యోదయాలు సూర్యాస్తమయాలు అక్కడ చాలా అద్భుతంగా ఉంటాయి. చాలా సహజసిద్ధంగా వాటిని బంధించాం.

**సాయి మాధవ్ గారి మాటలు గురించి?**

–సాయి మాధవ్ గారు ఒక విస్తృతమైన విషయాన్ని చాలా అందంగా రాసేస్తారు. ఆయన మాట సూటిగా వుంటాయి. ఘాటిలో మాటలు కూడా ప్రేక్షకుల మనసుని సూటిగా తాకుతాయి.

–ఇందులో మూడు పాటలు రాశాను. స్వేచ్ఛ పథకాలన్నీ ఒకప్పటి బందీలే, సందేశాలన్నీ తప్పుల నుంచి నేర్చిన పాఠాలే.. అనే పల్లవి రాశాను. అది సాయి మాధవ్ గారికి నచ్చి దాని డైలాగ్ గా మార్చారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి దగ్గర చేసిన శిష్యరికం వల్ల ఆయన ఆశీర్వాదం వల్ల కలం విదిలించా(నవ్వుతూ)

**నిర్మాతల సపోర్ట్ గురించి?**

–రాజీవ్ రెడ్డి గారు, సాయిబాబా జాగర్లమూడి గారు, యువీ క్రియేషన్స్ విక్కీ వంశీ ప్రమోద్.. చాలా కొత్త సినిమాలు చెప్పాలని ప్రయత్నం చేస్తుంటారు. ఈ సినిమాని చాలా పాషన్ తో చేశారు.

–అనుష్క గారి బలం ఏంటో మనందరికీ తెలుసు. స్వీటీ సినిమా బాగుంటే ఆ రేంజ్ ఎలా ఉంటుందో చాలా సినిమాలు ప్రూవ్ చేశాయి. అరుంధతి నుంచి భాగమతి వరకు ఎన్నో ఐకానిక్ పెర్ఫార్మెన్స్ లు ఇచ్చారు. ఘాటిలో తనకి చాలా ఎక్సైటింగ్ క్యారెక్టర్ దొరికింది. మేమంతా బిలీవ్ చేసి ఈ ప్రాజెక్టుని ఎక్కడ రాజీ పడకుండా నిర్మించారు. బిజినెస్ చాలా బావుంది. మేమందరం చాలా హ్యాపీగా ఉన్నాం.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?**

ఘాటీ రిలీజ్ తర్వాత కొత్త ప్రాజెక్ట్స్ గురించి తెలియజేస్తాం.

# "లిటిల్ హార్ట్స్" సినిమాను ప్రేక్షకులంతా రిలేట్ చేసుకుంటారు

## మూవీ చూస్తుంటే మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి – హీరోయిన్ శివానీ నాగరం

"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు హీరోయిన్ శివానీ నాగరం.

– మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి నా చిన్నప్పటి స్నేహితుడు. ఆయన ద్వారా "లిటిల్ హార్ట్స్" ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. మంచి స్టోరీ ఉంది, విను అని సింజిత్ చెప్పాడు. డైరెక్టర్ సాయి మార్తాండ్ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్ గా అనిపించింది. ప్రతి క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు బాగా నచ్చింది.

– అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత కొన్ని ఆఫర్స్ వచ్చాయి. కానీ సెలెక్టివ్ గా వెళ్లాలని వెయిట్ చేశాను. సినిమాను థియేటర్ దాకా వెళ్లి చూడాలంటే అందులో మంచి కంటెంట్ ఉండటం లేదు. అలా కంటెంట్ ఉన్న మూవీ చేయాలనే టైమ్ తీసుకున్నా.

– అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో లవ్ స్టోరీతో పాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. "లిటిల్ హార్ట్స్" లో అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజ్ డేస్ లో ఉండే ఫన్ తో సాగుతుంది. లవ్ స్టోరీ ఉన్నా, అందులో ఎమోషనల్ ఎలిమెంట్స్ ఉండవు.



– "లిటిల్ హార్ట్స్"లో కాత్యాయని అనే క్యారెక్టర్ లో నటించాను. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమవలేదు. కాత్యాయని క్యారెక్టర్ ప్రేక్షకులు తమతో తాము పోల్చుకునేలా ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ చూస్తుంటే మీకు మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి. మేమూ ఇలాగే ఉండేవాళ్లం అనిపిస్తుంది.

– కాత్యాయని క్యారెక్టర్ నా లైఫ్ లో కూడా రిలేటబుల్ గా ఉంది. నేనూ కాలేజ్ లో యావరేజ్ స్టూడెంట్ నే. స్టూడెంట్ లైఫ్ లో మనం చేసిన పనులన్నీ "లిటిల్ హార్ట్స్" చూస్తుంటే గుర్తొస్తాయి. ఫస్ట్ నుంచి ఈ మూవీ థియేటర్ కోసం చేసిందే. వంశీ నందిపాటి, బన్నీవాస్ గారు ఎంటర్ అయ్యాక, బిగ్గర్ స్కేల్ రిలీజ్ కు తీసుకెళ్తున్నారు. ఓవర్సీస్ లో కూడా మా మూవీ బాగా రిలీజ్ అవుతోంది.

– మౌళి కంటెంట్ క్రియేటర్ నుంచి యాక్టర్ అయ్యాడు కాబట్టి సోషల్ మీడియాలో రీల్స్ బాగా చేస్తుంటాడు. నేను డైరెక్ట్ గా మూవీస్ లోకి వచ్చాను, నేను వాళ్లలా సోషల్ మీడియాలో దూకుడుగా ఉండలేను. "లిటిల్ హార్ట్స్" సినిమా ఎంత ఫన్ గా ఉందో, షూటింగ్ చేసేప్పుడు కూడా అంతే హ్యాపీగా చేశాం. ఎక్కువమంది సేమ్ ఏజ్ గ్రూప్ కాబట్టి అంతా ఫ్రెండ్స్ లా కలిసిపోయాం. రాజీవ్ కనకాల, అనిత చౌదరి, కాంచి, సత్యకృష్ణ..వీళ్లంతా మాతో బాగా కలిసిపోయి, మమ్మల్ని సెట్ లో బాగా ఎంకరేజ్ చేసేవారు. వీళ్లతో కలిసి నటించడం మాకు మంచి ఎక్సీపీరియన్స్ ఇచ్చింది. సత్యకృష్ణ, కాంచి నాకు పేరెంట్స్ గా నటించారు. రాజీవ్ కనకాల గారి క్యారెక్టర్ ఫన్ గా ఉంటుంది. కాంచి గారి క్యారెక్టర్ సీరియస్ గా ఉంటుంది.

– "లిటిల్ హార్ట్స్" సినిమాతో నాకు స్కూల్, కాలేజ్ డేస్ గుర్తొచ్చాయి. సమ్మర్ క్యాంప్ కు వెళ్లిన ఫీల్ కలిగింది. నేను చదివింది గర్ల్స్ స్కూల్, గర్ల్స్ కాలేజ్, అప్పుడు అబ్బాయిలతో ఇలా మాట్లాడే అవకాశం లేదు. బన్నీవాస్ గారు, వంశీ నందిపాటి గారు "లిటిల్ హార్ట్స్" చిన్న సినిమా అని చూడకుండా, మంచి కంటెంట్ ఉన్న సినిమా అని నమ్మి రిలీజ్ చేస్తున్నారు. ఈటీవి విన్ నుంచి వస్తున్న ఫస్ట్ థియేట్రికల్ మూవీ ఇది కావడం విశేషం.

– "లిటిల్ హార్ట్స్"లో మ్యూజిక్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజాగాడికి పాట నా ఫేవరేట్ సాంగ్. ఈ పాటలో నేను, మౌళి కలిసి ఒక హుక్ స్టెప్ చేశాం.

– నా గత చిత్రానికి దీనికి ఏడాది గ్యాప్ వచ్చింది. మంచి ప్రాజెక్ట్ కోసమే వేచి చూశా. ఈ మధ్యలో కొత్త హీరోయిన్స్ చాలా మంది వచ్చి ఉండొచ్చు. అయితే నేను అవన్నీ ప్లాన్ చేసుకోని చూడను. నా దగ్గరకు మంచి అవకాశం వస్తే చేస్తా. థియేటర్, ఓటీటీ అనే తేడాలు చూడాలనుకోవడం లేదు. ఎంత పెద్ద సినిమా అయినా ఓటీటీలోకి రావాల్సిందే. ఓటీటీలో వెబ్ సిరీస్ అవకాశాలు వచ్చినా చేసేందుకు రెడీగా ఉన్నాను.

– నా మొదటి చిత్రంలో బాగా ఏడ్చేశాను. రెండో సినిమా "లిటిల్ హార్ట్స్"లో మంచి ఫన్ ఉన్న నవ్వించే క్యారెక్టర్ దొరికింది. ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ మూవీ చేయాలని అనుకుంటున్నా. నెక్ట్స్ సుహాస్ తో హే భగవాన్ అనే మూవీలో నటిస్తున్నా. ఇదొక కంప్లీట్ హిలేరియస్ ఎంటర్ టైనర్. ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ చేశాం. షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఇవి కాకుండా మరో రెండు చిత్రాలు లైనప్ లో ఉన్నాయి.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756